1

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

గురువారం ఫిబ్రవరి 08, 2024 www.navatelangana.com

బీఆర్‌ఎస్ బహిరంగ సభకు లైన్ క్లియర్

- అనుమతినిచ్చిన ఎస్పీ

నవతెలంగాణ-నల్లగొండటౌన్


ఈనెల 13వ తేదీన నల్లగొండలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో జరగబోయే భారీ బహిరంగ సభకు జిల్లా ఎస్పీ చందనా దీప్తి అనుమతినిచ్చారు. కాగా, కృష్ణా ప్రాజెక్ట్‌లను కేఆర్‌ఎంబీకి అప్పగించాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని నిరసిస్తూ ఈ నెల 13న నల్లగొండ జిల్లా కేంద్రంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ స్పష్టం చేసిన విషయం తెలిసిందే.అందులో భాగాంగా సభకు అనుమతి కోరుతూ బుధవారం జిల్లా ఎస్పీ చందన దీప్తిని జిల్లా బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు రమావత్ రవీంద్ర కుమార్ నాయక్, నల్లగొండ మాజీ శాసనసభ్యుడు కంచర్ల భూపాల్ రెడ్డి, సభ సమన్వయకర్త రవీంద్ర సింగ్, మాజీ మున్సిపల్ చైర్మన్, మందడి సైదిరెడ్డి రెడ్డి, మాజీ ఆర్వో మాలే శరణ్య రెడ్డి, టౌన్ పార్టీ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్ కార్యదర్శి సందినేని జనార్ధన్ రావు, మెరుగు గోపి, సుంకి రెడ్డి వెంకట్ రెడ్డి, తదితరులు ఎస్పీని కలిశారు.

ఆత్మహత్యలపై సమగ్ర విచారణ చేయాలి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

భువనగిరి పట్టణంలోని బీచ్ మహిళ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినులు భవ్య , వైష్ణవి ఆత్మహత్యలపై సమగ్ర విచారణ జరిపించాలని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి మేడి ప్రియదర్శిని బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. సాయి కృప డిగ్రీ కళాశాల ఆవరణలో ఉన్న ఎస్సీ హాస్టల్ లో విద్యార్థినులను కౌన్సెలింగ్ పేరుతో పీఈటీ, వార్డెన్, ఆటో డ్రైవర్లు కలిసి నిబంధనలకు విరుద్ధంగా విచారణ చేశారని పేర్కొన్నారు. ఘటనపై కలెక్టర్ ,అధికారులు స్పందించకపోవడం, కనీసం కుటుంబాలను పరామర్శించకపోవడం అన్యాయమని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.

ముదిరిన... జల జగడం



కృష్ణా జలాల జగడం రోజురోజుకు ముదురుతుంది. కృష్ణా నదిపై ఉన్న శ్రీశైలం నాగార్జునసాగర్ ప్రాజెక్టులపై వివాదం కొనసాగుతుంది. ఇప్పుడు వరకు శ్రీశైలం ప్రాజెక్టు ఆంధ్ర ప్రదేశ్ నాగార్జునసాగర్ ప్రాజెక్టు తెలంగాణ పరిధిలో ఉండగా కేంద్ర జలవనరుల శాఖ సూచించిన మేరకు ఇరు రాష్ట్రాలు నీటిని విడుదల చేసుకుంటున్నారు. ఇటీవల జరిగిన రెండు తెలుగు రాష్ట్రాల మధ్య వివాదం తారస్థాయికి చేరుకోవడంతో జలజగడం పై కేంద్రం జోక్యం చేసుకుంది. జలవివాదాలను పరిష్కరించేందుకు కేంద్రం ఢిల్లీలో ఇటీవల సమావేశం నిర్వహించి ఇరు రాష్ట్రాల అభిప్రాయాలను సేకరించింది. ప్రధానంగా నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ తో పాటు నీటి విడుదలపై కేంద్రం తమ ఆధీనంలోకి తీసుకుంది. ప్రాజెక్టు రక్షణ కోసం తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు అధికారులను, సిబ్బందిని, పోలీస్ బలగాలను కేటాయించాలని సూచించింది. దాంతో ప్రాజెక్టు పూర్తిగా కేంద్రం ఆధీనంలోకి వెళ్లడంతో వివాదం రాజుకుంది.

- మీరంటే మీరేనని విమర్శలు
- ప్రాజెక్టులు కేఆర్‌ఎంబీకి అప్పగించడంపై వాదనలు
- రాజకీయానికి వేదికగా మారిన నల్గొండ
- నేతల మధ్య మాటల యుద్ధం
- పోటాపోటీగా బహిరంగ సభల సన్నాహాలు

నవతెలంగాణ- మిర్యాలగూడ

తెలంగాణ హక్కులను కాల రాసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కంకణం కట్టుకుందని ప్రాజెక్టును నీటి విడుదలపై కేంద్రానికి అప్పగించి తెలంగాణకు అన్యాయం చేస్తున్నారని ప్రధాన ప్రతిపక్ష పార్టీ అయిన బీఆర్‌ఎస్ విమర్శించింది. దీనికి కౌంటర్ గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాగార్జునసాగర్ ప్రాజెక్టును బీఆర్‌ఎస్ ప్రభుత్వం లోనే అప్పగించారని ఆ నెపం తమపై మోపుతున్నారని ప్రతి విమర్శ చేయడంతో వివాదం తారస్థాయికి చేరుకుంది. ప్రాజెక్టును కెఆర్ఎంబికి అప్పగించడంలో మీరంటే మీరేనని ఒకరిపై మరొకరు విమర్శలు చేసుకుంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇదే చర్చ జరగడంతో అధికార ప్రతిపక్ష పార్టీలు భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు నల్గొండ జిల్లా కేంద్రాన్ని ఎంచుకున్నారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ వేదికగా నల్గొండ మారింది.

నేతల మధ్య మాటల యుద్ధం

కృష్ణా జలాల వివాదం పై నేతల మధ్య మాటల యుద్ధం కొనసాగుతుంది. సవాలు ప్రతి సవాళ్ల చేసుకుంటూ విమర్శలో కూడా పరుష పదా జలాన్ని వాడుతున్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ఘాటుగా విమర్శించడంతో దానికి బదులుగా మాజీ మంత్రులు జగదీశ్‌రెడ్డి ,ప్రశాంత్ రెడ్డి లు కూడా మిర్యాలగూడలో ఘాటైన విమర్శలు చేశారు. కృష్ణా జలాలను కేంద్రానికి అప్పగించడం పై మీ బాధ్యత అంటే మీ బాధ్యత అని ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నారు. జిల్లాకు చెందిన నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ప్రాజెక్టుల అప్పగింతపై ఇటీవల తీవ్రంగా స్పందించారు. కెసిఆర్ హయాంలోని కేంద్రానికి ప్రాజెక్టులు అప్పగించారని మండిపడ్డారు. మరోవైపు రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్గొండలో విలేకరుల సమావేశంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు అప్పగింత కేసీఆర్ పుణ్యమే అని దాని ఫలితంగానే జిల్లాలో తాగునీటి కష్టాలు ఏర్పడ్డాయని ఆరోపించారు. కృష్ణా నది పరిధిలోని ప్రాజెక్టులను అప్పగించేందుకు అంగీకరిస్తూ 2015లో బీఆర్‌ఎస్ ప్రభుత్వం హయాంలోనే అధికారులు సంతకాలు చేసిన పత్రాలను మంత్రి వెంకటరెడ్డి బయటపెట్టారు. మరోవైపు కాంగ్రెస్ చేతకానితన వాళ్ళని నాగార్జునసాగర్ ప్రాజెక్టు చేజారి పోతుందని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి ఆరోపించారు.

అసెంబ్లీలో చర్చకు రానున్న జలవివాదం

ఈనెల 8 నుంచి ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ సమావేశాలలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు కేంద్రానికి అప్పగించడం పై టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన ఒప్పందాలు, అంగీకార పత్రాలు అసెంబ్లీ వేదికగా చూపించి కాంగ్రెస్ ప్రభుత్వం శ్వేత పత్రాన్ని విడుదల చేయనున్నారు. కెసిఆర్ హయాంలోనే తెలంగాణ హక్కులను ఆంధ్రకు తాకట్టు పెట్టారని నీటి జలాలను తరలించుకుపోతున్న కేసీఆర్ పట్టించుకోలేదని ఈ విషయాన్ని స్పష్టంగా వివరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంత్రులు సిద్ధమవుతున్నారు. ఈ విషయంపై చర్చించేందుకు కేసీఆర్ అసెంబ్లీకి రావాలని ఎంత సమయమైనా ఇస్తామని, అవసరమైతే అసెంబ్లీ సమావేశాల గడువు పెంచుతామని, ప్రతి విషయాన్ని స్పష్టంగా చర్చ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. దీనికి స్పందించిన మాజీ మంత్రి హరీష్ రావు చర్చకు తము సిద్ధమని చెప్పారు. దీంతో అసెంబ్లీ సమావేశాల్లో ప్రాజెక్టు, కృష్ణా జలాల అప్పగింతపై వాడి వేడిగా చర్చ జరగనుంది.

రాజకీయ వేదికగా నల్గొండ జిల్లా కేంద్రం

అధికార ప్రతిపక్ష పార్టీలకు రాజకీయ వేదికగా నల్గొండ జిల్లా కేంద్రం మారింది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు అప్పగింతపై ప్రజలకు వివరించేందుకు ఈనెల 13న నల్గొండ జిల్లా కేంద్రంలో రెండు లక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహించాలని కేసీఆర్ నిర్ణయించారు. ఈ మేరకు మంగళవారం హైదరాబాదులోని నల్గొండ, ఖమ్మం, మహబూబ్‌నగర్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ప్రాజెక్టు కేంద్రానికి అప్పగించడం పై తెలంగాణ జరుగుతున్న అన్యాయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వ చేతకానితనాన్ని ప్రజలకు వివరించి చైతన్య పరచాలని కెసిఆర్ ఆదేశించారు సభకు ఎన్ని అడ్డంకులు సృష్టించినా సభ జరిపి తీరుతామని చెప్పారు. జన సమీకరణకు నేతలు కృషి చేయాలని ఆదేశించారు. అదే వేదికగా బి ఆర్ఎస్ హయంలో ప్రాజెక్ట్ అప్పగింత, నీళ్ల పేరిట నిధులు దోచుకోవడం, అన్యాయాలు, అక్రమాలు ప్రజలకు వివరించేందుకు కాంగ్రెస్ కూడా భారీ బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించింది. లక్షలాది మందితో సభ నిర్వహించి బీఆర్‌ఎస్ వైఫల్యాలను ఎండగట్టే పనిలో జిల్లా మంత్రులు సిద్ధమయ్యారు. ఈ మేరకు జిల్లా మంత్రి వెంకట్ రెడ్డి మనం కూడా భారీ బహిరంగ సభ ఏర్పాటు చేద్దామని రేవంత్ రెడ్డికి సూచించిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుమతి ఇచ్చారని తెలిసింది. దీంతో అధికార ప్రతిపక్ష పార్టీలు పోటాపోటిగా జిల్లా కేంద్రం వేదికగా భారీ బహిరంగ సభ నిర్వహించి రాజకీయంగా లబ్ది పొందాలని చూస్తున్నారు.



16న కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలి

- తుమ్మల వీరారెడ్డి , నారి ఐలయ్య

నవతెలంగాణ-నల్గొండటౌన్

కేంద్ర ప్రభుత్వ ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల16న తలపెట్టిన కార్మికుల సమ్మె -గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయాలని సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శులు తుమ్మల వీరారెడ్డి, నారీ ఐలయ్యకోరారు. బుధవారం జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమరయ్య భవన్లో సమ్మె పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో రెండోసారి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం బడా కార్పొరేట్ సంస్థలకు కట్టు బానిసలాగా పనిచేస్తూ కార్మిక ప్రజా వ్యతిరేక చట్టాలను చేస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పుతూన్నారని ఆరోపించారు. ప్రభుత్వ రంగ బ్యాంకులలో లక్షల కోట్ల రుణాలు తీసుకున్నటువంటి విజయ్ మాల్యా, నీరో మోడీ, లలిత్ మోడీ ఇలా అనేకమంది 12 లక్షల కోట్ల బ్యాంక్ రుణాలను కరోనా కాలంలో మాఫీ చేస్తూ వారికి ఊరటను ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం సామాన్య మధ్యతరగతి కార్మిక వ్యవసాయ కార్మికులకు రైతులకు మొండి చెయ్యి చూపించిందన్నారు. ఢిల్లీ లో జరిగిన రైతాంగ పోరాట స్ఫూర్తితో నేడు కార్మికులు రైతులు వ్యవసాయ కార్మికులు ఆదివాసీలు కలిసి కేంద్ర ప్రభుత్వ తీరుపై పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ, రైతు సంఘం జిల్లా నాయకులు ఊట్కూరు నారాయణరెడ్డి మాట్లాడుతూ ఈ నెల 16 సమ్మె జయప్రదం కోసం అన్ని యూనియన్ల గ్రూప్ మీటింగ్స్, కరపత్రాల పంపిణీ, సంతకాల సేకరణ ద్వారా ప్రజల్లో విస్తృతమైన ప్రచారం నిర్వహిస్తున్నామని అన్నారు. నియోజకవర్గాల వారీగా సమన్వయ సమావేశాలు నిర్వహించి కార్మికుల సమ్మె -గ్రామీణ భారత్ బంద్ జయప్రదం కోసం మండల గ్రామస్థాయిలో విస్తృత ప్రచారం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం, జిల్లా సహాయ కార్యదర్శి, దండెంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, పోలే సత్యనారాయణ, సలివొజు సైదాచారి, దాసోజు ప్రభు చారి, విశ్వనాధుల శ్రీనివాసచారి తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి : కేంద్ర ప్రభుత్వ ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 16న కార్మికుల సమ్మె -గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయాలని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి పిలుపునిచ్చారు. బుధవారం నాంపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే.శేషు కుమార్, ఇంచార్జ్ ఏపీఎం సత్యనారాయణ, మండల సమాఖ్య అధ్యక్షురాలు జి ఇందిరా కు సమ్మె నోటీస్ అందజేసి మాట్లాడుతూ సమ్మె జయప్రదం కోసం నియోజకవర్గం వారీగా సమన్వయ సమావేశాలు నిర్వహించి కార్మికుల సమ్మె -గ్రామీణ భారత్ బంద్ జయప్రదం కోసం మండల గ్రామస్థాయిలో విస్తృత ప్రచారం చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివోఎలు సంఘం మండల అధ్యక్షురాలు ఎస్.కే సైదాబేగం, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల ప్రధాన కార్యదర్శి పల్లెటి హరికృష్ణ, గాదపాక మరియమ్మ, పరహణ, వెంకటమ్మ, కవిత, కలమ్మ, యాదమ్మ, మస్తానా బేగం, ఈరమ్మ, తేజ, సులోచన, సుమలత, ఫకీర్, లాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ :కార్మికుల సమస్యలపై ఈనెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూజిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య పిలుపునిచ్చారు.బుధవారం మండలంలోని రాంరెడ్డిపల్లి గ్రామంలో సీఐటీయూ ఆధ్వర్యంలో జీపీ కార్మికులు మంగళవారం స్పెషల్ ఆఫీసర్,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేశ్వర్లు కు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది ఏపూరి ముత్తయ్య,నల్లవెల్లి యాదయ్య, ఒట్టికోటి సందమ్మలప్పంగి నరసింహ, పాల్గొన్నారు.

దామరచర్ల: ఈ నెల 16న జరిగే దేశ వ్యాప్త సమ్మె సందర్భంగా కస్తూరిబా ప్రిన్సిపాల్‌కి బుధవారం కాంట్రాక్ట్ వర్కర్స్ సమ్మెనోటీసు అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ బి. దయానంద్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక రైతు వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలకు నిరసనగా జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ ఇతర యూనియన్లు అన్నీ కలిసి ఈ నెల 16 న నిర్వహించే సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి ఎస్కే సుభాని పాల్గొన్నారు.

పారిశుధ్యం మెరుగుతోనే వ్యాధులు దూరం

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



పారిశుధ్యాన్ని మెరుగుపరచడం వల్లనే వ్యాధులు దూరమవుతాయని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాల్లో భాగంగా బుధవారం మండలంలోని తడగం వల్ల యాదగిరి పల్లి గ్రామాల్లో చెత్తాచెదారాన్ని ,మురుగు కాలులను శుభ్రం చేశారు. బ్లీచింగ్ పౌడర్ చల్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామం పరిశుభ్రంగా ఉంచుకొని ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం వారోత్సవాలు నిర్వహిస్తుందన్నారు. ప్రతీ వ్యాధికి కారణం దోమలు అధికంగా ఉండటమే అన్నారు. త్వరలోనే పరిశుభ్రంగా ఉంచుకునే ఉత్తమ గ్రామాలను ఎంపిక చేసి ఆ గ్రామానికి మా నుంచి ప్రత్యేక బహుమతి కూడా అందజేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో చెన్నయ్య, తహసీల్దార్ హరిబాబు, ఎంపీడీవో జ్యోతిలక్ష్మి, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : ఈ నెల 7 నుంచి 15 వరకు గ్రామాల్లోనిర్వహించే పారిశుధ్య వారోత్సవాలను బుధవారం మండలంలోని 29గ్రామపంచాయతీల్లో ప్రారంభించారు. మంచి నీటి సౌకర్యం, దోమల నివారణ, రహదారులను మెరుగుపరచడం, పడవు బడ్డ గుంతలను పూడ్చడం శిథిలావస్థలో ఉన్న వాటిని కూల్చడం, మంచి ట్యాంకులను క్లీనింగ్ చేయడం, మురికి కాలువలలో ఐ బాల్స్ వదలడం ప్రభుత్వ కార్యాలయాలను శుభ్రం చేయడం. సౌకర్యాలు మెరుగుపరిచేందుకు గ్రామసభలు నిర్వహించి ఉన్న సమస్యలను గుర్తించి అనంతరం వారం రోజులపాటు చేయాల్సిన పనుల జాబితాను సంసిద్ధం చేసుకున్నారు. మండల పరిధిలోని నార్కట్ పల్లి మేజర్ గ్రామపంచాయతీలో ఎంపీ ఓ సత్యనారాయణ చెరువుగట్టు గ్రామపంచాయతీలో ఎంపీడీవో జి యాదగిరి గౌడ్ ఎల్లారెడ్డిగూడెం క్లస్టర్లలో తహసీల్దార్ పద్మ గ్రామసభ నిర్వహించి సమస్యలను గుర్తించారు అనంతరం గ్రామపంచాయతీ కార్మికులతో మురుగు కాలువలను శుభ్ర చేయడం, బ్లీచింగ్ చల్లడం చేశారు. ఈ కార్యక్రమంలో అమ్మనబోలు గ్రామంలో వ్యవసాయ అధికారి గిరిప్రసాద్ పంచాయతీ కార్యదర్శులు సు భానుద్దీన్, కృష్ణారెడ్డి, నరేష్ అలందర్ రెడ్డి, వేముల గీతాంజలి, స్వరూప, రమేష్ పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : పట్టణంలో బుధవారం స్థానిక రహదారిపై ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, అధికారులతో కలిసి గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులతో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రోడ్ల వెంట ఉన్నటువంటి చెత్తచెదారాన్ని ఊడిపించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో వీఎన్ రావు, వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, ఉట్కూరి వేమన్ రెడ్డి, ఈవో వీరబాబు, సతీష్, జితేందర్, రవి నాయక్, రమేష్ నాయక్ ప్రవీణ్, లక్ష్మణ్, రామ్ రెడ్డి తదితర కార్మికులు పాల్గొన్నారు.

వేములపల్లి : గ్రామాల్లోని వీధులు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ప్రతి ఒక్కరికీ ఆరోగ్యమని ఎంపీపీ పుట్టల సునీత కృపయ్య అన్నారు. బుధవారం మండలకేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పారిశుధ్య వారోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీధులను శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అవిరెండ్ల జానయ్య, పంచాయతీ కార్యదర్శి శ్రవణ్ కుమార్ గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

'సీఎం రేవంత్ రెడ్డికి క్షమాపణలు చెప్పాకే నకిరేకల్ రావాలి'

నవతెలంగాణ -నకిరేకల్



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి క్షమాపణలు చెప్పాకే నకిరేకల్ నియోజకవర్గంలో పర్యటించాలని లేనిపక్షంలో అడుగడుగునా అడ్డుకుంటామని ఎన్ఎస్‌యు ఐ రాష్ట్ర నాయకులు కొమ్మనబోయిన సైదులు, జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లి అంజన్ యాదవ్ హెచ్చరించారు. బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో వారు విలేకరులతో మాట్లాడుతూ చెన్నూరు కార్యకర్తల సమావేశంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని అసభ్య పదజాలంతో దూషించారన్నారు. ఈనెల 13న నల్లగొండలో జరిగే సభ సందర్భంగా నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జిగా బాల్క సుమన్ ను నియమించారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి క్షమాపణ చెప్పాకే నకిరేకల్ నియోజకవర్గంలో పర్యటించాలన్నారు. ఈ సమావేశంలో ఎన్ఎస్యుఐ నాయకులు జిల్లా పృథ్వి, భీమనపల్లి సతీష్, మాధవంశీ, బాబా, అనుముల శ్రీకాంత్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో స్వపరి పాలనా దినోత్సవం

నవతెలంగాణ- మిర్యాలగూడ



మండలంలోని వెంకటాద్రిపాలెం మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో బుధవారం స్వపరిపాలనా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు అధికారులు ప్రజాప్రతినిధులు ఉపాధ్యాయులుగా వేశాదరణతో అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యపాల్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో క్రమశిక్షణ, భవిష్యత్తు, బాధ్యత గుర్తుచేసినట్లు ఉంటుందని చెప్పారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, శ్రీపాద సైదయ్య,శైలజ, జ్యోతిలక్ష్మి పుష్పావతి, నాగమణి, సత్యనారాయణ, పద్మా, దస్తగిర్ స్వర్ణలత పాల్గొన్నారు.

బాలికలకు స్టడీ మెటీరియల్ పంపిణీ

నవతెలంగాణ-నకిరేకల్

వాసవి కపుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి బాలికలకు దాత పురం ప్రవీణ్ బాబు సహకారంతో ఉచితంగా పరీక్ష ప్యాడ్ లు, కంపాక్స్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో చార్టెడ్ ప్రెసిడెంట్ గుండా గోపి, క్లబ్ అధ్యక్షుడు గుండా కరుణనరేందర్, క్లబ్ ప్రధాన కార్యదర్శి వీరవల్లి రఘునాథ్, కోశాధికారి బచ్చు శ్రీనివాసు, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఉప్పల వెంకటరమణ, రీజియన్ చైర్మన్ దేవరశెట్టి సత్యనారాయణ, డిస్టిక్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ శివకోటి ఆంజనేయులు గుప్త పాల్గొన్నారు.

రేషన్ షాపులో 14 రకాల సరుకులు ఇవ్వాలి

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

రేషన్ షాపులో 14 రకాల నిత్యవసర సరుకులు ప్రభుత్వం సరఫరా చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండంపల్లి సరోజ డిమాండ్ చేశారు.బుధవారం పట్టణంలో ని 11వ వార్డు లో రేషన్ షాపు సమస్యల సర్వే నిర్వహించి ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సరోజ మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని ధరలను అదుపు చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలోఆ సంఘం పట్టణ ఉపాధ్యక్షురాలు వడ్డే ధనమ్మ,గుండె కవిత, ఇందిరా, జానమ్మ, మరియమ్మ వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో ఇద్దరికి గాయాలు

నవతెలంగాణ-త్రిపురారం



నల్గొండ జిల్లా త్రిపురారం మండల కేంద్రంలో విద్యుత్ సబ్ స్టేషన్‌లో నిడమనూరు మండలం ముకుందా పురం ఫీడ ర్ మరమ్మతు పనులు చేస్తున్న క్రమంలో జేఎల్ఎం నాగయ్య మరొక కాంట్రాక్ట్ కార్మికుడు అశోక్ పని చేస్తున్నారు. కానీ అక్కడ ఉన్న ఆపరేటర్ కానీ, అక్కడ పని చేసే వారు ఎలాంటి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోకపోవడం వల్లనే విద్యుద్ఘాతంతో అని సంబంధిత శాఖ అధికారులు గుర్తించారు. అశోక్‌కు తీవ్ర గాయాలు, నాగయ్యకు స్వల్ప గాయాలు కావడం తో అక్కడే ఉన్న స్థానిక రైతులు విద్యుత్ అధికారులు వెంటెనే అంబులెన్స్ కు సమాచారం ఇచ్చి వారిని మిర్యాలగూడ ఆస్పత్రికి తరలించారు. అశోక్ ను మెరుగైన వైద్యం కోసం హైదరాబాదు కు తరలించారు. పోలీస్ లకు విద్యుత్ అధికారులు పిర్యాదు మేరకు సబ్ స్టేషన్ ఆపరేటర్ విధుల్లో నిర్లక్ష్యం వల్ల ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు ప్రాథమిక అంచనాకు వచ్చారు. ఈ ప్రమాదం జరిగిన వెంటనే సబ్ స్టేషన్ ఆపరేటర్ అక్కడి నుండి భయం తో పారి పోయినట్లు తెలిసింది.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-మిర్యాలగూడ

గత నెల 28న మిర్యాలగూడలోని నండిపాడ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మిర్యాలగూడకు చెందిన చెరుపల్లి మహేష్, జ్యోతి దంపతులు మృతిచెందారు. వారి కుమార్తె యాషికకు బుధవారం ఫొటోగ్రాఫర్స్ మిత్రబృందం తరఫున వారి కుటుంబానికి రూ.75 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

వైభవంగా బ్రహ్మోత్సవాలు నిర్వహించేలా ఏర్పాట్లు

- చెరువుగట్టు బ్రహ్మోత్సవాల నిర్వాహణపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రివ్యూ



కరపత్రాల ఆవిష్కరణ

నవ తెలంగాణ -నార్కట్ పల్లి

రెండవ శ్రీశైలంగా పేరొందిన పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం, చెరువుగట్టు బ్రహ్మోత్సవాలను అంగరంగవైభవంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవారం సచివాలయంలో చెరువుగట్టు బ్రహ్మోత్సవాల నిర్వాహణపై నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, దేవాదాయ శాఖ కమీషనర్ అనిల్ కుమార్ , ఇతర అధికారులతో బ్రహ్మోత్సవాల నిర్వాహణపై సమీక్ష నిర్వహించిన మంత్రి.. అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం బ్రహ్మోత్సవాల పోస్టర్, కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ నెల 14 న జాతర ప్రారంభం అవుతుందని.. 16వ తేది అర్ధరాత్రి కళ్యాణోత్సవం ప్రారంభమై 17వ తేది ఉదయం ముగుస్తుందని.. స్వామివారికి అధికారికంగా తలంబ్రాలు సమర్పిస్తామని.. ఈ ఘట్టాన్ని భక్తులందరు తిలకించేలా ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర్ మహేంద్రకుమార్, దేవస్థాన ప్రధాన అర్చకుడు పోతులపల్లి రామలింగేశ్వర శర్మ , ఇతర అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

నేడు అర్ధనగ్న ప్రదర్శన

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

దళితబంధు ప్రొసీడింగ్స్ ఇచ్చిన లబ్ధిదారులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసి, గ్రౌండింగ్ పూర్తి చేయాలని కోరుతూ నేడు జిల్లా కేంద్రంలోని పెద్దగడియారం చౌరస్తా వద్ద ఉదయం 10గంటలకు అర్ధనగ్న ప్రదర్శన ను నిర్వహిస్తున్నట్లు కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దళిత బంధం బాధితులు ప్రతి ఒక్కరూ హాజరుకావాలని కోరారు.

నార్కట్‌పల్లి బస్ డిపోకు పూర్వ వైభవం షురూ

- డిపోకు మూడు బస్సులు కేటాయిస్తూ ఉత్తర్వులు
- ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేరుస్తా
- ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



నార్కట్‌పల్లి ఆర్టీసీ బస్ డిపోను పూర్వ వైభవం .. తెచ్చేందుకు తన వంతు కృషి చేస్తానని అసెంబ్లీ ఎన్నికల్లో హామీ ఇచ్చిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం నార్కట్‌పల్లి బస్ డిపోకు పూర్వ వైభవం మొదలైంది. గత ప్రభుత్వం నార్కట్ పల్లి బస్ డిపోను నిర్వీర్యం చేసి ప్రయాణికులను ఇబ్బంది పాలు చేసిన విషయాన్ని ప్రజలు ఎన్నికల ప్రచారంలో వారి దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై నాడు ఇచ్చిన హామీని నెరవేరుస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఒప్పించి డిపో పూర్వభవానికి నాంది పలికారు.

డిపోకు మూడు బస్సులు.. కేటాయిస్తూ ఉత్తర్వులు

నార్కట్‌పల్లి బస్ డిపోలో కేవలం మూడు ఆర్టీసీ బస్సులు 11 ప్రైవేట్ బస్సులతో ప్రస్తుతం డిపో కొనసాగుతుంది. దీంతో ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహకారంతో పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే వేముల వీరేశం సారథ్యంలో నార్కట్‌పల్లి బస్‌డిపోకు మూడు బస్సులను కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేరుస్తా.. ఎమ్మెల్యే వేముల వీరేశం



ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం నార్కట్‌పల్లి ఆర్టీసీ బస్‌డిపోను పూర్వభాగం తీసుకొచ్చి ఆధు నీకరణ చేస్తామని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం బుధవారం నవతెలంగాణతో పేర్కొన్నారు. ప్రయాణికులను గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చేందుకు బస్ డిపోను ఆధునికరిస్తామని చెప్పారు. డిపోలో బస్సుల సంఖ్య పెంచడంతోపాటు అన్ని బస్సులను నార్కట్‌పల్లి, నకిరేకల్ పట్టణంలో స్టాప్ ఉండే విధంగా చర్యలు చేపట్టినట్టు చెప్పారు.

2

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

సూర్యాపేట

గురువారం | ఫిబ్రవరి 08. 2024 | www.navatelangana.com

కోతుల దాడిలో వృద్ధురాలు మృతి

నవతెలంగాణ-తుంగతుర్తి



కోతుల దాడిలో గాయపడి వృద్ధురాలు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని అన్నారం గ్రామంలో మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది.బంధుమిత్రులు తెలిపిన వివరాల ప్రకారం.సండగాని వీరమ్మ (90) భర్త లేట్ రామచంద్రు.మృతురాలికి ఇద్దరు కుమారులు చిన్న కుమారుడు కృష్ణ ఆరోగ్య రీత్యా ఇటీవలే మరణించాడు.కృష్ణ భార్య మేకల వద్దకు వెళ్లడంతో ముసలమ్మ ఒక్కతే ఇంటి దగ్గర ఉన్నది. మంగళవారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో ఒంటరిగా ఉన్న వృద్ధురాలిపై కోతులు దాడి చేయడంతో అక్కడికక్కడే మృతి చెందారు.

పదవి లేకున్నా ప్రజా సేవకుడినే

- మాజీ సర్పంచ్ మామిడి వెంకన్న

నవతెలంగాణ-పెన్‌పహాడ్



సర్పంచ్ పదవి లేకున్నా తాను ప్రజా సేవకుడినేనని మండలపరిధిలోని లింగాల గ్రామ మాజీ సర్పంచ్ మామిడి వెంకన్న అన్నారు.గ్రామంలో బుధవారం గత పాలక మండలిని గ్రామస్తులు, వైస్‌ఎంపీపీ గార్లపాటి సింగారెడ్డి, గ్రామపంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో సన్మానించారు.ఈ సందర్భంగా సర్పంచ్ వెంకన్న మాట్లాడుతూ ఐదేండ్ల పాలన ఎంతో తృప్తినిచ్చిందన్నారు.తమ పాలనకు సహకరించిన అధికారులకు, పాలకమండలికి, ప్రజాప్రతినిధులకు, గ్రామస్తులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామస్థులు సర్పంచ్‌గా సేవలందించిన వెంకన్న మరిన్ని ఉన్నత పదవులు ఆశించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేకాధికారి యర్రంశెట్టి కిరణ్, కార్యదర్శి రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ నిర్మల, పాలకమండలి సభ్యులు, పంచాయతీ సిబ్బంది రణపంగ వెంకటయ్య, బొల్లం నాగరాజు పాల్గొన్నారు.

'గ్రామాలభివృద్ధికి ప్రభుత్వం కృషి'

నవతెలంగాణ-చిలుకూరు



గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆ పార్టీ అధ్యక్షులు బానోత్ భారతి కృష్ణ అన్నారు. బుధవారం మండలంలోని శీత్లాతండా గ్రామంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నిధుల నుండి రూ.4 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీరోడ్డు పనులను ఆమె ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఈ. రామ, ఈ లచ్చీరామ్, ఈ. మల్సూర్,టి.దూదియా, సైదులు, భాను, డి.శ్రీను కుమార్,డి.బాజన్, బి.అనిల్, బి.నాగేశ్వర్‌రావు, ఈ మురళీ, శ్రీనివాస్,టి.రామారావు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ ఎంపీడీఓగా వెంకటాచారి

నవతెలంగాణ-పెన్‌పహాడ్



పెన్‌పహాడ్ ఎంపీడీవోగా తుంగతుర్తి వెంకటాచారి బుధవారం బాధ్యతలు స్వీకరించారు.కాగా వెంకటాచారి గతంలో డిప్యూటేషన్‌పై పాలకీడు మండల ఎంపీడీవోగా బదిలీపై వెళ్ళగా మరలా మండలానికి ఎంపీడీఓగా వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో వేసవికాలంలో నీటి సమస్య లేకుండా స్పెషల్ ఆఫీసర్ల సహకారంతో పరిష్కరించాలన్నారు.కాగా వెంకటాచారి డిప్యూటేషన్ బదిలీలో ఉన్నంతకాలం సూపరింటెండెంట్ బాణాల శ్రీనివాస్ ఇన్‌చార్జి ఎంపీడీఓగా విధులు నిర్వర్తించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, సిబ్బంది, కార్యదర్శులు వెంకటాచారికి స్వాగతం పలికారు.

టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పుల్లయ్యకు పరామర్శ

నవతెలంగాణ-పెన్‌పహాడ్



టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, మండల సీనియర్ పాత్రికేయులు సలిగంటి పుల్లయ్య తండ్రి రామయ్య ఇటీవల మరణించడంతో మండల పరిధిలోని లింగాల గ్రామంలోని వారి స్వగృహం వద్ద ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఐతబోయిన రాంబాబుగౌడ్, ఆ సంఘం జిల్లా కార్యదర్శి పాల్వాయి జానయ్యతో కలిసి బుధవారం రామయ్య చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ధర్మకర్తల మండలి నియామకానికి నోటిఫికేషన్

నవతెలంగాణ-చింతలపాలెం

ధర్మకర్తల మండలి నియామకం కోసం దరఖాస్తు చేయాలని ఈఓ లక్ష్మణ్‌రావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానం, శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంచింత్రియాల, శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం, శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం అడ్లూరు, శ్రీపాపనాశేశ్వర స్వామి దేవస్థానము వెల్లటూరు గ్రామాలకు ధర్మకర్తల మండలి నియామకం కోసం నోటిఫికేషన్ ఉపకమిషనర్ దేవాదాయ, ధర్మాదాయ శాఖహైదరాబాద్ వారు జారీ చేశారన్నారు.ఆసక్తి వున్న వారు 20 రోజులలో అప్లికేషన్లు ఉపకమిషనర్‌కుగానీ, , సహాయకమిషనర్ నల్లగొండకు పంపవచ్చునని తెలిపారు.

ఫణిగిరి గట్టు జాతర తైబజార్ వేలం నిర్వహణ

నవతెలంగాణ-హుజూర్‌నగర్



పట్టణ పరిధిలోని గట్టు వద్ద ఉన్న సీతారామచంద్రస్వామి వేణుగోపాల స్వామి దేవాలయంలో ఈనెల 23 నుండి 27 వరకు నిర్వహించే వార్షిక జాతర తై బజార్ వేలం బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఈఓ కొండారెడ్డి మట్లాడుతూ కొబ్బరికాయలు అమ్ముకునే హక్కు కోసం రూ.30 వేలు, తైబజారు నిర్వహణకోసం 50 వేలు మొత్తం 80 వేల రూపాయలు దేవస్థానానికి ఆదాయం వచ్చిందని తెలిపారు.ఈ ఐదు రోజులు నిర్వహించే ఉత్సవాలలో పాట హక్కుదారులు సంబంధిత నిబంధనలు పాటించి తమ వ్యాపారం నిర్వహించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి నర్సింహాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

నవతెలంగాణ-మునగాల



మండలపరిధిలోని తాడ్వాయి సమీపంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు దుర్మరణం చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..మేళ్లచెర్వు మండలం వేములతండాకు చెందిన పానుబోతు శ్రీను(45) భార్య మంతితో కలిసి చివ్వెంల మండలం పాచ్యానాయక్ తండాకు బైక్‌పై వెళ్ళారు. తిరుగు ప్రయాణంలో తాడువాయి సమీపంలోకి రాగానే బైక్ అదుపు తప్పి కల్వర్టును ఢీ కొట్టింది.ఈ ప్రమాదంలో శ్రీను అక్కడికక్కడే మృతి చెందాడు.భార్య మంతికి తీవ్రగాయాలు కావడంతో 108వాహనం ద్వారా వైద్యశాలకు తరలించారు.పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

'విద్యార్థులు ఇష్టపడి చదవాలి'

నవతెలంగాణ-మునగాల



పదవ తరగతి విద్యార్థులు ఇష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి అన్నారు.బుధవారం నర్సింహులగూడెంకు చెందిన నందిపాటి శేఖర్ సహకారంతో అందించిన ప్యాడ్స్,పెన్నులు, నోట్‌బుక్స్,పెన్సిళ్లను విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా బాగా చదువుకోవాలన్నారు.కష్టపడి చదివితే మంచి భవిష్యత్ ఉంటుందన్నారు.మంచి ప్రయోజకులుగా మారి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం గోపి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ప్రకాష్, గ్రామస్తులు సోమపంగు వెంకటేశ్వర్లు, సోమపంగు నర్సయ్య, మారంఉదయమ్మ, పోకల గామయ్య, సొమపంగు రమేశ్,వంశీ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణాజిల్లాల గురించి మాట్లాడే నైతిక అర్హత కోల్పోయిన కేసీఆర్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

కృష్ణాజిల్లాలపై మాట్లాడే కనీస నైతిక అర్హతను మాజీ సీఎం కేసీఆర్ కోల్పోయారని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్ అన్నారు.ఫిబ్రవరి 11వ తేదీన తెలంగాణ జనసమితి నల్గొండ పార్లమెంటరీ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో నల్లగొండలో నిర్వహించే కృష్ణాజలాల్లో న్యాయమైన వాటా కేంద్ర ప్రభుత్వ వివక్ష,బీఆర్‌ఎస్ నిర్లక్ష్యం, దగాపడ్డ నల్గొండ సదస్సును విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం స్థానిక కార్యాలయంలో పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు.గోదావరి జలాల ప్రాజెక్టుల నిర్మాణంలో ప్రధానంగా కాళేశ్వరం నిర్మాణంలో కేసీఆర్ అవినీతి బట్టబయలై జైలుకు వెళ్లే పరిస్థితి ఏర్పడడంతో ప్రజలను పక్కదోవ పట్టించేందుకు నేడు కృష్ణాజిల్లాలపై కృత్రిమ హంగామా సృష్టిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు గట్ల రమాశంకర్, యువజన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు నారబోయిణ కిరణ్‌కుమార్, రైతు సమితి జిల్లా కోకనినర్ సూర్యనారాయణ,పార్టీ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్‌గౌడ్ ,విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షుడు బొమ్మగాని వినయ్‌గౌడ్, చివ్వెంల మండల అధ్యక్షులు సుమన్‌నాయక్,సూర్యాపేట మండల కోఆర్డినేటర్ వలికిరాజు ,పే పహాడ్ మండల నాయకులు సతీష్,ఆత్మకూరు మండల నాయకులు, ఎస్టీ సెల్ జిల్లా కార్యదర్శి మూడు మల్సూర్‌నాయక్, పట్టణ కన్వీనర్ దేవత్ సతీష్,ఎస్సీ సెల్ జిల్లా నాయకులు బల్గూరి గోపి, పట్టణ ఉపాధ్యక్షులు స్వామి పాల్గొన్నారు.



కార్మిక లేబర్ కోడ్‌ను రద్దు చేయాలి

- కార్మిక చట్టాలను పునరుద్ధరించాలి
- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.కోటం రాజు

నవతెలంగాణ-సూర్యాపేట



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్మికుల కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.కోటంరాజు డిమాండ్ చేశారు.బుధవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అనంతలమల్లయ్య అధ్యక్షతన నిర్వహించిన జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. భవన నిర్మాణకార్మిక చట్టం 1996, వలస కార్మికుల చట్టం 1979 లను పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజాకార్మిక వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలను ఖండిస్తూ, కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని ఫిబ్రవరి 16న జరుగనున్న దేశవ్యాప్త సమ్మె నిర్వహిస్తున్నామని,సమ్మెలో కార్మికులంతా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జే.వెంకటేష్, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, భవన నిర్మాణకార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్యగౌడ్, ఉపాధ్యక్షులు కరిమల శేఖర్, జిల్లా సహాయ కార్యదర్శి జెడ్. సుజాత, లకావత్ బాలాజీనాయక్, జడ్డు బలశౌరెడ్డి, మల్లె పాక నగేష్, మాజీ లింగయ్య, గంట వెంకన్న, పిల్లలమర్రి వెంకన్న, శేఖర్, మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.

పశుమిత్రలకు కనీస వేతనాలు నిర్ణయించాలి

- 16న గ్రామీణబంద్‌లో పశుమిత్రలు పాల్గొనాలి
- పశుమిత్ర వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసు మాధవి

నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్రంలో పనిచేస్తున్న 2500 మంది పశుమిత్రులకు కనీస వేతనాలు నిర్ణయించాలని, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలంగాణ పశుమిత్ర వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసు మాధవి అన్నారు.బుధవారం స్థానిక సంఘం కార్యాలయంలో నిర్వహించిన పశుమిత్ర జిల్లా కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఫిబ్రవరి 16 న దేశవ్యాప్త సమ్మె, గ్రామీణ భారత్‌బంద్‌లో అందరూ పాల్గొనాలన్నారు.గత ప్రభుత్వం మహిళా పొదుపుసంఘాలలో చురుకైన మహిళలను గుర్తించి, ట్రైనింగ్ ఇప్పించి, పశు వైద్యశాఖలో గ్రామీణ ప్రాంతాలలో పశువులకు గొర్రెలకు, మేకలకు, గేదెలకు అనేక రకాల వైద్య సేవలు చేస్తున్న వారికి వేతనం ఇవ్వకపోవడం అన్యాయమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పశువుల, గేదెల, గొర్రెల, మేకల, కోళ్లకు, కుక్కలకు తదితర జంతువులకు కృత్రిమ గర్భధారణ, వ్యాక్సిన్, టీకాలు వేయడం శస్త్ర చికిత్సలు, గాలి కుంటు వ్యాధి, నీలి నాలిక వ్యాధి, పోచమ్మ వ్యాధి, దొబ్బ వ్యాధి తదితర జబ్బులకు మందులు వేస్తూ రైతులకు ప్రభుత్వానికి వారధిగా ఉంటున్నామని వివరించారు.పశు వైద్యశాల అందుబాటులో లేని ప్రాంతాలలో 8 ఏండ్ల కింద ట్రైనింగ్ ఇచ్చి పశుమిత్రలను నియమించారని పేర్కొన్నారు. పశుమిత్రలలో మెజారిటీగా వెనకబడిన, అణగారిన వర్గాల మహిళలమే ఉన్నామని తెలిపారు.వీరికి ఎలాంటి వేతనాలు గానీ, పారితోషికాలు గానీ లేకుండా ప్రభుత్వం వెట్టి చేయించుకుంటుందని విమర్శించారు. పశువులు అనారోగ్య సమస్యలకు గురైనప్పుడు రాత్రనకా, పగలనకా వారు కష్టపడుతున్నారని తెలిపారు.పారితోషికాలు ఇవ్వాలని, గుర్తింపు కార్డులు, యూనిఫాం, ప్రమాద బీమా, పీఎఫ్ ఈఎస్ఐ,టీఏ, డీఏలు ఇవ్వాలని కోరారు.ఉద్యోగ భద్రత కల్పించాలని, ఏఐ ట్రైనింగ్ పశుమిత్రలందరికీ ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాంబాబు, నెమ్మాది వెంకటేశ్వర్లు, పశుమిత్ర వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఆఫీసు బేరర్ కొత్త రజిని, సూర్యాపేట పశుమిత్ర జిల్లా అధ్యక్ష కార్యదర్శులు విజయ, వీరమ్మ అనిత, మౌనిక, స్వప్నలు పాల్గొన్నారు.



ఓటమి గెలుపునకు పునాది

మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

నవతెలంగాణ-తుంగతుర్తి



వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఓటమికి గల కారణాలను విశ్లేషించుకుంటూ గెలుపే లక్ష్యంగా గులాబీ పార్టీ శ్రేణులు పనిచేయాలని మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని సిరి ఫంక్షన్‌హాల్ లో భువనగిరి పార్లమెంట్‌పరిధిలోని బీఆర్‌ఎస్ తుంగతుర్తి నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో వారు మాట్లాడారు.అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓడిపోయిందని కార్యకర్తలు కుంగిపోవద్దన్నారు.రానున్న లోక్ సభ,స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు ఐక్యంగా ఉండి భారత రాష్ట్ర సమితి సత్తా ఏమిటో తెలియజేయాలని పిలుపునిచ్చారు.అమలుకు సాధ్యం కానీ హామీలతో కల్లబొల్లి మాటలు చెప్పి,గారడి చేసి ప్రజలను మభ్యపరిచి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు.ఆ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరితే తమపై వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారని విమర్శించారు.తెలంగాణ రాష్ట్రం సాధించడం కోసం అహర్నిశలు కృషిచేసిన కేసిఆర్ ను ఇష్టానురీతిగా అసభ్యంగా మాటలతో దూషణలకు దిగుతున్నారని విమర్శించారు. తాము కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జదీపికా యుగంధర్‌రావు, యాదాద్రి భువనగిరి జిల్లా పరిషత్ చైర్మెన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి,రాష్ట్ర మాజీ ఉన్నత విద్యా మండలి చైర్మెన్ ఒంటెద్దు నర్సింహారెడ్డి, రాష్ట్ర మాజీ ఆయిల్‌ఫెడ్ చైర్మెన్ కంచర్ల రామకృష్ణారెడ్డి,గుజ్జ యుగంధర్‌రావు,ఎంపీపీ గుండగాని కవితా రాములుగౌడ్,జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్,కందాల దామోదర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ రంగ గిడ్డంగులను కాపాడుకుందాం

- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె .వెంకటేశ్

నవతెలంగాణ-సూర్యాపేట



2014లో కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థలను ఒక్కదాని తర్వాత ఒక్కటి ప్రయివేట్‌పరం చేసిందని అందులో భాగంగానే సెంటర్ వేర్ కార్పొరేషన్ గిడ్డంగులను ప్రయివేట్ సంస్థలకు అప్ప జెప్పుతుందని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జే వెంకటేష్ అన్నారు.బుధవారం స్థానిక శాంతినగర్ ఇండస్ట్రీ ఏరియాలో ఉన్న ఎఫ్‌సీఐ గిడ్డంగులలోని హమాలీ కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. దేశంలో అన్నీ ప్రభుత్వ రంగాలను రైల్వే, విమానాయనం , బొగ్గు గనులు, ఆయిల్ గ్యాస్ తదితర సంస్థలను కారు చౌకగా కార్పొరేట్ కంపెనీలకు అమ్మారని విమర్శించారు.ఇప్పటికే విద్య, వైద్యం అమ్మకం పెట్టి కార్పొరేట్ లాభాలకు తాకట్టు పెట్టి వదిలి వేశారని ధ్వజమెత్తారు.రోజూ వారీగా లక్షలాది మంది హమాలీలు ప్రభుత్వ ప్రయివేట్ సంస్థల్లో ఎగుమతి దిగుమతి చేస్తూ ప్రభుత్వానికి, వ్యాపార సంస్థలకు లాభాలు తెస్తున్న కానీ హమాలీలకు చట్ట బద్ధమైన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయక పోవడం అన్యాయమన్నారు.హమాలీలకు పెన్షన్ సౌకర్యం, ఆరోగ్య భద్రత, పీఎఫ్, ఇఎస్ఐ లాంటి సౌకర్యాలు లేక పోవడం వల్ల హమాలీలు నష్ట పోతున్నరని ఆవేదన వ్యక్తంచేశారు.సూర్యాపేట గిడ్డంగుల కు వచ్చే బియ్యాన్ని ప్రైవేట్ గిడ్డంగులకు పంపించడం వల్ల 40 ఏండ్ల నుండి హమాలీ వృత్తిని నమ్ముకొని బతుకుతున్న కార్మికులకు సవంత్సరం లో వంద రోజులు కూడ పని దొరకడం లేదన్నారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు ఎం.రాంబాబు, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులూ సాయి కుమార్,సి.డబ్ల్యూ.సి హమాలీ సంఘము అధ్యక్షుడు బాలరాజు, వెంకన్న యాదయ్య, లక్ష్మయ్య, నారాయణ, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

16న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

నవతెలంగాణ-కోదాడరూరల్

ఈనెల 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె- గ్రామీణ భారత్ బందు ను జయప్రదం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కో కన్వీనర్ దొడ్డ వెంకటయ్య అన్నారు.పట్టణంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో వామపక్ష రైతు సంఘాల సమావేశం మేదరమెట్ల వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకొచ్చి పదేండ్లవుతున్నా రైతులు, కార్మికులు, ప్రజల సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల పరం చేస్తుందన్నారు.ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మేకల శ్రీనివాస్, గీతకార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, రైతు సంఘం జిల్లా నాయకులు దేవరం వెంకటరెడ్డి, సీపీఐ(ఎం) మునగాల మండల కార్యదర్శి చంద్ర చంద్రయ్య, సీఐటీయూ టౌన్ కార్యదర్శి ఎం ముత్యాలు,సీపీఐ(ఎం) చిలుకూరు మండల కార్యదర్శి నాగటి రాములు, వెంకన్న పాల్గొన్నారు.





సిరికొండరాములు వర్ధంతి సందర్భంగా విద్యార్థులకు చేయూత

నవతెలంగాణ-నేరేడుచర్ల

సిరికొండ రాములు వర్ధంతి సందర్భంగా పదోతరగతి విద్యార్థులకు జామెట్రీ బాక్సులు, పెన్నులు అందజేశారు.నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 27 ఏండ్ల సుదీర్ఘకాలం ఉద్యోగం చేసిన కీ.శే. సిరికొండ రాములు (ఆఫీస్ సబార్డినేట్ రిటైర్డ్) వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు, కోడలు సిరికొండ అనిల్‌కుమార్, సిరికొండ భాగ్యలక్ష్మి పదవ తరగతి విద్యార్థులకు సుమారు రూ.3వేలు ఖరీదు చేసే జామెట్రీ బాక్సులు, పెన్నులను అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు రాఘవరెడ్డి, శ్యాంసుందర్, యాస్మిన్, హుస్సేన్, జయప్రకాశ్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ నవీన్‌కుమార్,సీఆర్పీ శ్రీనివాస్ రెడ్డి,సీఆర్టీ కోటమ్మ తదితరులు పాల్గొన్నారు.



సూర్యనాయక్‌తండాను సందర్శించిన డీపీఓ

నవతెలంగాణ-చివ్వెంల

మండలపరిధిలోని సూర్యనాయక్‌తండాలో మిషన్ భగీరథ నీటి సరఫరాలో గుర్తించిన సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు బుధవారం జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య బుధవారం ఆ గ్రామాన్ని సందర్శించారు. నీటి సరఫరాలో సమస్యలను తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఏఈ నవీన్‌రెడ్డి, గ్రామ ప్రత్యేకాధికారి సంతోష్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి అరవింద్,నారాయణ, మిషన్ భగీరథ ఫీల్డ్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శికి సన్మానం

నవతెలంగాణ-అర్వపల్లి



అర్వపల్లి పంచాయతీ కార్యదర్శిగా టి.శ్రావణి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న కార్యదర్శి మాగి నాగయ్య బదిలీపై జాజిరెడ్డి గూడెం గ్రామ పంచాయతీకి వెళ్లారు.ఈ సందర్భంగా శ్రావణిని కాంగ్రెస్ నాయకులు బైరబోయిన మహారాజు సన్మానించారు.ఆ కార్యక్రమంలో నాయకులు కనుకు రేణుక, మామిడి స్వరాజం శ్రీను, మంగ,బింగి శ్రీకాంత్, కోమరి మల్లయ్య పాల్గొన్నారు.



పూలే అంబేద్కర్ ఆశ్రమం ప్రారంభం

నవతెలంగాణ-తిరుమలగిరి

మున్సిపల్‌పరిధిలోని తిరుమలగిరి పాత గ్రామంలోని నలంద విద్యాలయంలో బుధవారం మార్పు సొసైటీ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమ యోధురాలు హంస ఫౌండేషన్ చైర్మెన్ చెరుకు లక్ష్మీ సుధాకర్, కస్తూరి ఫౌండేషన్ చైర్మెన్ చరణ్‌తో కలిసి పూలే అంబేద్కర్ ఆశ్రమ భవన్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో పేద, తల్లి తండ్రి లేని పిల్లల పట్ల చిన్నచూపు ఉందని, వారి విషయంలో అందరూ సామాజికదృక్పథంతో ఆలోచించాలన్నారు.అదేవిధంగా అనంతరం హంస ఫౌండేషన్ సహకారంతో పూలే అంబేద్కర్ ఆశ్రమ భవన్‌కు ఫర్నీచర్ అందించారు.ఈ కార్యక్రమంలో మార్పు సొసైటీ అధ్యక్షులు పోరెళ్ల విప్లవకుమార్, గౌరవ అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, సోమరపు వెంకటేష్, తెలంగాణ యువజన సంఘము అధ్యక్షులు అంతుల మధు, సంతోష్,గిరిజన శక్తి నాయకులు వెంకటేష్‌నాయక్, మార్పు సొసైటీ సభ్యులు గణేష్,స్వామి,మణికుమార్, మహేశ్‌యాదవ్,తిరుమలగిరి మార్కెట్ కమిషన్ దారులు పసుపుల సత్యనారాయణ, క్లాత్ అసోసియేషన్ ప్రతినిధులు సాగర్, బాంబే రాజు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా రోడ్డు భద్రతా వారోత్సవాలు

నవతెలంగాణ-అర్వపల్లి

రోడ్డు భద్రత వారోత్సవాలను పురస్కరించుకొని మండలకేంద్రంలో ప్రత్యేక వాహనదారులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్వపల్లి ఎస్సై మహేంద్రనాథ్ మాట్లాడుతూ వాహనదారుల విధిగా హెల్మెట్ ధరించాలన్నారు.ట్రాఫిక్ నిబంధనలుపాటించి ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు.మద్యం తాగి వాహనాలను నడపవద్దన్నారు. ఎక్కువ శాతం అతివేగంతో రోడ్డుపై వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి పలానా నష్టం జరుగుతుందని సూచించారు.ఆయన వెంట వాహనదారులు ,పోలీస్ సిబ్బంది వెంకటేశ్వర్లు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
గురువారం | ఫిబ్రవరి 08, 2024 | www.navatelangana.com

వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి



నవతెలంగాణ-వలిగొండ రూరల్

కాంగ్రెస్ నాయకులు ఎన్నికల మేనిఫెస్టోలో వికలాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ డిమాండ్ చేశారు. వలిగొండ మండలం నాగారం గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా కమిటీ సభ్యురాలు బర్ల పార్వతి అధ్యక్షతన బుధవారం గ్రామపంచాయతీ భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వనం ఉపేందర్ మాట్లాడారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. అనంతరం నూతన గ్రామ కమిటీ ఎన్నుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్రే సైదులు కర్రే శ్రీహరి బర్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

- జర్నలిస్టుల దీక్షను విరమింపజేసిన ఆర్డీవో జగన్నాథరావు



నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

పట్టణ కేంద్రంలో గత 6 రోజులుగా రిలేనిరాహార దీక్షలు చేపట్టిన స్థానిక మండల పాత్రికేయులకు 6 రోజు నిమ్మరసం ఇచ్చి ఆర్‌డిఓ కేఎంవి జగన్నాధరావు దీక్షను విరమింపజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చౌటుప్పల్ మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలకు, జర్నలిస్టులకు ఇచ్చేందుకు స్థలసేకరణ కోసం ప్రభుత్వ భూములను సర్వే చేయించడం జరిగింది. ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. అలాగే జర్నలిస్టులకు ప్రభుత్వ పరంగా ఇళ్ల స్థలాలు అందేలా ఉన్నతాధికారులకు సిఫార్సు చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

12న ఆల్బెండజోల్ టాబ్లెట్లు పంపిణీ చేయాలి

- జిల్లా కలెక్టర్ హనుమంతు కె జెండాగే

నవతెలంగాణ-భువనగిరిరూరల్

ఒకటి నుండి 19 సంవత్సరముల వయస్సు గల పిల్లలందరికి ఈనెల 12న ఆల్బండజోల్ టాబ్లెట్స్ వేయాలని, వంద శాతం లక్ష్యాన్ని సాధించాలని జిల్లా కలెక్టరు హనుమంతు కే జెండగే అధికారులను ఆదేశించారు. ఈనెల 12 న జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం కాన్ఫరెన్స్ హాలులో వైద్య, విద్య, మహిళా శిశు సంక్షేమం, పంచాయతీరాజ్, సంక్షేమ శాఖల అధికారులతో కూడిన జిల్లా టాస్క్ ఫోర్సు కమిటీ సమావేశం జిల్లా కలెక్టరు అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. 21 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 901 అంగన్వాడీ కేంద్రాలు, 647 ప్రభుత్వ పాఠశాలలు, 146 ప్రయివేటు పాఠశాలలు, 38 ప్రభుత్వ,



ఎయిడెడ్ జూనియర్ కాలేజీలు, 26 ప్రయివేటు జూనియర్ కళాశాలలకు సంబంధించి మొత్తం ఒక లక్షా 61 వేల 650 మంది పిల్లలకు ఆల్బెండజోల్ టాబ్లెట్స్ వేయడానికి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని తెలిపారు. ఒక వేళ ఆరోజు ఎవరైనా వేసుకోని పిల్లలు ఉంటే తిరిగి వారికి మాపప్ రౌండ్ లో ఈనెల 19 తేదీన వేయాలని తెలిపారు. ప్రతి సంవత్సరం రెండు విడతలుగా ఫిబ్రవరి, ఆగష్టు మాసాలలో నులిపురుగుల నివారణ దినోత్సవాలను నిర్వహించడం జరుగుతున్నదని, ఒకటి నుండి 2 సంవత్సరాల పిల్లలకు సగం టాబ్లెట్, 2 నుండి 19 సంవత్సరాల పిల్లలకు ఒక మాత్ర వేయడం జరుగుతుందని అన్నారు. పిల్లలకు మాత్ర వేయగానే తాగేందుకు తగిన త్రాగునీరు అందుబాటులో ఉంచాలని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో అన్ని జాగ్రత్తలు తీసుకొని వంద శాతం ఆల్బండజోల్ మాత్రలు వేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఇన్చార్జీ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ యశోద, జిల్లా విద్యాశాఖ అధికారి కె.నారాయణరెడ్డి, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి అన్నపూర్ణ, జిల్లా పరిషత్ డిప్యూటీ సిఇఓ శ్రీనివాసరావు, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ వినోద్‌లు పాల్గొన్నారు.

ఆకస్మికంగా సందర్శించిన అదనపు కలెక్టర్



నవతెలంగాణ-రాజాపేట

ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాలలో భాగంగా బుధవారం చల్లూరు గ్రామాన్ని సందర్శించారు. చల్లూర్ గ్రామములో ర్యాలీలో పాల్గొని వార్డులలో సందర్శించారు. నర్సరీని సందర్శించారు. ఈ కార్యక్రమములో గ్రామ ప్రత్యేక అధికారి బదిని వెంకట రమణ, పంచాయతి కార్యదర్శి మహేష్, మాజీ సర్పంచి వంచ వీర రెడ్డి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

బీఎస్పీ ఉపాధ్యక్షులుగా సుభాష్ చంద్రబోస్ ఎన్నిక

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ మండలం కైతాపురం గ్రామానికి చెందిన బహుజన్ సమాజ్ పార్టీ మాజీ అధ్యక్షులు తగరం సుభాష్ చంద్రబోస్‌ను బీఎస్పి మునుగోడు నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా ఉమ్మడి నల్గొండజిల్లా అధ్యక్షులు ఏకుల రాజారావు బుధవారం నియామక ఉత్తర్వులు అందజేశారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్ ఆందోజు శంకరాచారి, ఏర్పుల అర్జున్, పల్లె లింగస్వామి నియోజకవర్గ అధ్యక్షుడు స్రామాట్ కిరణ్ లను కృతజ్ఞతలు తెలిపారు. పార్టీని నియోజకవర్గ వ్యాప్తంగా బలోపేతం చేస్తానని సుభాష్ చంద్రబోస్ తెలిపారు.

ప్రత్యేక పాలన అధికారిని సన్మానించిన కురుమ సంఘం ఉపాధ్యక్షులు జూకంటి శ్రీను

నవతెలంగాణ-రాజాపేట

రాజపేట మండలం సోమారం గ్రామానికి ప్రత్యేక పాలనా అధికారిగా వచ్చిన వెటర్నరీ డాక్టర్ భాస్కర్‌ను, సోమారం గ్రామ కురుమ సంఘం ఉపాధ్యక్షులు జూకంటి శ్రీను, గ్రామస్తులు స్వాగతం పలికి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నేటి నుంచి గ్రామ పంచాయతీ కార్యాలయలలో ప్రత్యేక అదికారుల పాలన కొనసాగనుందని ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి గెజిటెడ్ అధికారులకే పంచాయితీ పాలన బాధ్యతలు అప్పగించారన్నారు. గత గురువారంతో పంచాయితీ పాలకవర్గం 5 సంవత్సరాల పదవి కాలం పూర్తయిందని, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బాధ్యతలు స్వీకరించామని, ప్రజలు ప్రజాపాలనకు సహకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగ యాదగిరి,గ్రామపంచాయితీ సెక్రెటరీ నజీరుద్దీన్,అంగన్వాడీ టీచర్ భూలక్ష్మి,ఆశా వర్కర్ హేమలత,ఫీల్డ్ అసిస్టెంట్ మన్నెమ్మ,జూకంటి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలపై చర్చ

నవతెలంగాణ-భువనగిరి

పట్టణంలోని సిఎస్ఎన్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల కళాశాలలో అడ్మిషన్లు అత్యున్నతమైన బోధన అదునాతనమైన లైబ్రరీ ల్యాబ్‌లు ఏర్పాటు చేయనున్నట్లు కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం కన్వీనర్ జిట్టా బాలకృష్ణారెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక కళాశాలలో పూర్వ విద్యార్థుల కళాశాల అభివృద్ధి కమిటీ సమావేశం కో కన్వీనర్ గోమారు సుధాకర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కళాశాల పూర్తి చేసి సిబ్బంది కొనసాగేటట్లు చేయడం నూతన అకాడమీక్ సంవత్సరము లో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ కో కన్వీనర్లు అతికం లక్ష్మీ నారాయణ, కొలుపుల వివేకానంద, కమిటీ సభ్యులు,శేక్.హమీద్ పాష, పూస శ్రీను, జిట్టా భాస్కర్ రెడ్డి, పెంట నర్సింహ, ఏశాల అశోక్, మద్ది వెంకట నర్సింహారెడ్డి, సాధు వినయ్ కుమార్ మరియు కళాశాల ప్రిన్సిపాల్ పాపిరెడ్డి పాల్గొన్నారు.

లింగయ్య మృతి పార్టీకి తీరని లోటు

- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు



నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

కుక్కల లింగయ్య అకాల మృతి పార్టీకి తీరనిలోటు అని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. బుధవారం మండలంలోని వాయిల్లపల్లి గ్రామంలో చింతకాయల అధ్యక్షత నిర్వహించిన కుక్కల లింగయ్య సంతాప సభలో ఆయన మాట్లాడారు. లింగయ్య 1985లో పార్టీలో చేరి తుది శ్వాస విడిచే వరకు ఎర్రజెండని తన బుజాల మీద మోసాడన్నారు. గ్రామం, మండలంలో చదువు జాత, గీత కార్మికుల సమస్యలపై పోరాడుతూ పార్టీ నిర్మాణం కోసం ఆయన చేసిన కృషిని కొనియాడారు. కుక్కల లింగయ్య మంచి ఆదర్శ కమ్యూనిస్టు అన్నారు. లింగయ్య ఆశయాలు కొనసాగించేందుకు మరిన్ని ప్రజా ఉద్యమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్,నల్లగొండ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం,యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దోనూరి నర్సిరెడ్డి,ప్రజానాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నర్సింహ,మండల కార్యదర్శి దొడ యాదిరెడ్డి,సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు,గుంటోజు శ్రీనివాసాచారి,మండల కమిటీ సభ్యులు అయితరాజు గాలయ్య,గుంటోజు దర్శన్ చారీ,పిట్ట రాములు,డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్,జిల్లా కమిటీ సభ్యులు దోంతగోనీ అమరేందర్,సిఐటియు మండల కార్యదర్శి కొంగరి మరయ్య నాయకులు గాజుల అంజయ్య, పంకర్ల యాదయ్య కర్నాటి రామచంద్రం, గాజుల సురేష్, టీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు శ్రీరాములు నర్సింహ పాల్గొన్నారు.

వేసవిలో తాగునీటి కొరత లేకుండా చేయాలి

- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి రూరల్

రానున్న వేసవికాలంలో భువనగిరి పట్టణంలో తాగునీటి కొరత లేకుండా చేయాలని విద్యుత్ అంతరాయం లేకుండా సరఫరా చేయాలని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నాగిరెడ్డి అధ్యక్షతన రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పలు అంశాలను ప్రస్తావించారు పట్టణంలో మూడు రోజులకు ఒకసారి నీరు అందిస్తున్నారని అది ప్రతిరోజు వచ్చే విధంగా భవిష్యత్తులో చేయాలన్నారు. ప్రస్తుతం వేసవికాలంలో దృష్టిలో పెట్టుకొని నీటి కొరత లేకుండా చేయాలన్నారు. హైదరాబాదు నుండి వచ్చే నీరు మరింత పెంచే విధంగా అధికారులకు ప్రణాళిక రూపొందించి అందించాలన్నారు. తన వంతు ప్రయత్నం చేస్తానన్నారు. భవిష్యత్తులో మల్లన్న స్వాగతం ద్వారా ఫీడర్ లైన్ తో ప్రతిరోజు నీళ్లు వచ్చే విధంగా చేయొచ్చు అన్నారు ఇరిగేషన్ పంచాయతీరాజ్ విద్య రెవెన్యూ అంశాలపై రివ్యూ చేశారు అర్బన్ కాలనీ లో వోల్టేజి లేకుండా చేయాలంటే సబ్ స్టేషన్కు స్థలం కేటాయించాలని విద్యుత్ ఏ ఈ కోరారు వెంటనే స్థలాన్ని పరిశీలించి అనువైన స్థలాలను ఇవ్వడానికి కృషి చేయాలి అన్నారు అవసరమైతే అసైన్డ్ ల్యాండ్ సర్వే నెంబర్ 107 లో ఆక్రమణదారులను తొలగించాలన్నారు స్టిక్ ద టీచర్స్ కాలనీ హౌసింగ్ బోర్డ్ అర్బన్ కాలనీలో పార్కులను ఏర్పాటు చేయాలన్నారు రాయగిరిలో భువనగిరి పట్టణంలోని అయ్యప్ప దేవాలయం వద్ద పార్కుల అభివృద్ధికి కృషి చేయాలన్నారు విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలని తెలిపారు చెరువు కట్ట నుండి నూతన మున్సిపల్ కార్యాలయం వరకు ఉన్న విద్యుత్తు లో వోల్టేజ్ ను తీసివేయాలని అందుకోసం స్థానిక కౌన్సిలర్ల సహకారం తీసుకోవాలన్నారు శివాలయం వద్ద అదనపు ట్రాన్స్ఫారం తో పాటు నూతన విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలన్నారు అయినా పేర్కొన్న పలు అంశాలను కౌన్సిలర్ పోతన ప్రమోద్ కుమార్ ఈరపాక నరసింహ తదితరులు రివ్యూ లో పాల్గొని పలు సమస్యలను కుంభం అనిల్ కుమార్ దృష్టికి తీసుకుపోయారు. కస్తూరిబా మోడల్ స్కూల్ లలో బెంచ్ లు ఇతర సౌకర్యాలు కల్పించడానికి తనను నిధులు ఇస్తానని వెంటనే ప్రణాళిక రూపొందించాలని కోరారు. జిల్లా విద్యాశాఖ మాట్లాడుతూ మోడల్ స్కూల్ అనాజిపురం ఇతర పాఠశాలలో వసతుల సౌకర్యం కొరత ఉందని వాటిని తీర్చాలని కోరారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు

నవతెలంగాణ-బొమ్మలరామారం

ఈనెల 16వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే గ్రామీణ బంద్‌ను, సమ్మెను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షులు దాసరి పాండు పిలుపునిచ్చారు. అందుకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను సీఐటీయూ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో విడుదల చేసి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక ప్రజా వ్యతిరేక విధానాల అవలంబిస్తూ పూర్తిగా సంక్షేమాన్ని కార్మికుల సంక్షేమాన్ని విస్మరించిందని దేశంలో కార్పొరేట్ శక్తులకు వారి ప్రయోజనాలకు అనుకూలమైన విధానాలు తీసుకొస్తూ కార్మిక వర్గం మీద రైతన్న మీద భారాలు మోపుతున్నదని ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటుపరం చేస్తున్నదని నిత్యం పెట్రోల్ డీజిల్ ధరలు పెంచుతూ ధరలు పెంచుతూ భారాలు మోపుతున్నదని పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేస్తూ కాంటాక్ట్ కార్పొరేట్లకు అనుకూలమైన చట్టాలు తీసుకొస్తున్నదని ఇలాంటి విధానాలకు వ్యతిరేకంగా జరుగుతున్న సమ్మెలో కార్మిక వర్గం ప్రజలందరూ కూడా పాల్గొని జయప్రదం చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ర్యకల శ్రీశైలం నాయకులు సీఐటీయూ నాయకులు సాయిలు యాదగిరి నరసింహ ప్రమీల సునీత అనిత రమణ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్:

ప్రజా సమస్యల పరిష్కారానికి బీజేపీ ప్రభుత్వం చేసింది శూన్యమని సీఐటీయూ జిల్లా నాయకులు మొరిగాడి రమేష్ అన్నారు. ఆలేరు పట్టణంలో బుధవారం టీఎన్జీ భవనంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఈనెల 16న జరిగే భారత గ్రామీణ బందును జయప్రదం చేయాలని, సిఐటియు సంఘం, అనుబంధంగా ఉన్న ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మండల జనరల్ బాడీ సమావేశం సిఐటియు మండల కార్యదర్శి సంగీరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.



బొమ్మలరామారంలో..

కార్మిక సంఘం 15 మంది సభ్యులతో నూతన కమిటీ

డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు చేన్న రాజేష్ , అంగన్వాడి సంఘం నుండి అనురాధ, స్వర్ణ, శారద మిషన్ భగీరథ సంఘం నుండి కుమార్, గాదెపాక యాదగిర, బాజర్ హమాలి సంఘం నుండి గోపాల జగన్, చిమ్మి ప్రభాకర్, చిమ్మి సుధాకర్ ,ఐలయ్య, రేగు బీరయ్య, బండ సిద్ధులు ,శివ మార్కెట్ హమాలి సంగం నుండి పేద బోయిన కృష్ణమూర్తి, గుజ్జా ఐలయ్య, కుమార్, గ్రామీణ హమాలి సారాజిపేట నుండి శిరబోయిన రామ నరసయ్య, మద్దేబోయిన ఉప్పలయ్య ,కట్కూరి ఆంజనేయులు, భవన నిర్మాణ కార్మిక సంఘం నుండి పుట్టల రత్నం, ,చిల్కు యాదగిరి, ఆలేరు నుండి కటుకం సుదర్శన్, గౌరవాధ్యక్షులుగా సిఐటియు జిల్లా నాయకులు మోరిగాడి రమేష్, సంఘీ రాజులు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 15 మంది కార్మికులతో కమిటీ వేశారు.

భూదాన్‌పోచంపల్లి:

ఈనెల 16వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే గ్రామీణ బంధు భారత్ బంద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని భీమనపల్లి గ్రామంలో సీఐటీయూ ఆధ్వర్యంలో పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి, సిఐటియు కన్వీనర్ మంచాల మధు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బిక్షపతి మాజీ ఎంపీటీసీ బూరుగు బిక్షపతి మల్లయ్, వంశీ, లింగస్వామి, భీమయ్య, మధ్యాహ్న భోజన కార్మికులు అంగన్వాడీ ఉద్యోగులు పాల్గొన్నారు,

భువనగిరి రూరల్:

ఈనెల 16న దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న గ్రామీణ బంద్, సమ్మెను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య, జిల్లా సహాయ కార్యదర్శి కూకుట్ల చొక్కా కుమారి పిలుపునిచ్చారు. బుధవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం భువనగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని చీమలకొండూరు, ముత్తిరెడ్డిగూడెం గ్రామాలలో గ్రామీణ గ్రామీణ బంద్, సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రెండు గ్రామాలకు సంబంధించిన ఎ. సత్యమ్మ, పి. బాలస్వామి, జె. భవాని, పి .నరసింహ, కే. యశోద, యం లూర్దయ్య, ఊ. భవిత, పి అంజయ్య, ఎన్ పద్మ, జె గౌరమ్మ, ఎం జ్యోతి, ఎం రేణుక, ఏ సునీత, పి సంతోష, ఏ. గీత, అమృత, సారమ్మలు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట:

6 న చేపట్టే కార్మికుల దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు పిలుపునిచ్చారు. బుధవారం సమ్మెకు సంబంధించిన కరపత్రాలను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు గోరేటి రాములు రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొల్లూరు రాజయ్య ,సిపిఐ మండల కార్యదర్శి కల్లపల్లి మహేందర్ ,జిల్లా కమిటీ సభ్యులు బబ్బురి శ్రీధర్ ,ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పేరబోయిన మహేందర్ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య , ఏఐటియుసి నాయకులు గోపాగాని రాజు ,తుమ్మల ఇస్తారి,పేరబోయిన స్వామి,మునుకుంట్ల నరసమ్మ,అండాలు,కలమ్మ తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి:

ఈనెల 16న దేశవ్యాప్త గ్రామీణ బందును జయప్రదం చేయాలంటూ సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ ఆధ్వర్యంలో పట్టణంలో గ్యాస్ ఆఫీస్ వద్ద కార్మికులచే సంతకాలు చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్యాస్ డెలివరీ కార్మికులకు ఎలాంటి ఇన్సూరెన్స్ లేక గ్యాస్ తీసుకుపోయే సమయంలో గానీ ఆటో ప్రమాదాలను జరిగినప్పుడు కానీ కార్మికులు చాలా నష్టపోతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి, ఎల్లేష్, శంకర్ కార్మికులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ రూరల్:

మండల పరిధిలోని దండు మల్కాపురం గ్రామంలో ఇండో ఆర్య పరిశ్రమ ముందు లారీ మోటార్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈ నెల 16న జరిగే జాతీయ సమ్మెను విజయవంతం చేయాలని కరపత్రాలు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏఆర్టి డబ్ల్యూఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి పాషా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్,బత్తుల దాసు పరిశ్రమ కార్మిక సంఘం నాయకులు జొన్నకండి దేవయ్య,దౌడీ యాదగిరి,కోళ్ల మల్లయ్య,అశోకు, ఎండి మహమూద్,ఎల్లయ్య,శివ తదితరులు పాల్గొన్నారు

అడ్డగుడూరు:

16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్‌బంద్‌ను జయప్రదం చేయాలంటూ మండల కేంద్రంలోని స్థానిక అంబెడ్కర్ చౌరస్తాలో సమ్మె కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా బొల్లు యాదగిరి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు వళ్లంభట్ల శ్రీనివాస్ రావు, బుర్రు అనిల్ కుమార్, గుడెపు ఎల్లయ్య,రామస్వామి,తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టూడెంట్ గైడెన్స్ పుస్తకాల పంపిణీ

నవతెలంగాణ-భువనగిరి



యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని మైనారిటీ గురుకుల పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు చిరంజీవి ఆధ్వర్యంలో కెరియర్ గైడెన్స్ పుస్తకాలను పంపిణీ చేశారు . ఈ సందర్భంగా పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ శేక్ హమీద్ పాశ,ప్రిన్సిపాల్ గంద్ర శ్రీకాంత్, మాట్లాడుతూ ఈ పుస్తకం వల్ల పై చదువులకు సంబంధించిన పూర్తి వివరాలు విద్యార్థులకు అందుతుందన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు పుస్తకంలోని వివరాలను విద్యార్థులకు బోధించాలన్నారు. వారు సూచిస్తూ ఈ పుస్తకాన్ని అందించిన చిరంజీవి కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సైదులు గోపి పాల్గొన్నారు.

ఐదు గేదలు అపహరణ

నవతెలంగాణ-తుర్కపల్లి

ఐదు గేదెలు అపహరణకు గురైన సంఘటన మండలంలోని తిరుమలపూర్ గ్రామంలో గత రాత్రి చోటు చేసుకుంది బాధితులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన దొనికెన పరుశరాములు అనే రైతు తన బావి వద్ద గల ఐదు గేదెలను గత రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు వచ్చి డిసిఎం వాహనంలో ఐదు గేదెలను ఆ పదహరించుకొని వెళ్లిపోయారు ఉదయం రైతు బావి దగ్గరికి వెళ్లి చూడగా ఐదు గేదెలు లేకపోవడంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు సంఘటనా స్థలానికి చేరుకున్న ఎస్సై రాఘవేందర్ గౌడ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

కురుమ సంఘం అధ్యక్షుల ఎన్నిక

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండల లో నేమిల, దూది వెంకటాపురం బేగంపేట గ్రామాలలో కురుమ సంఘాల గ్రామ అధ్యక్షులను బుధవారం మండల అడ హక్ ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. నేమిల అధ్యక్షులుగా మాయకోటి రాజు, ప్రధాన కార్యదర్శిగా జెన్నే గణేష్, ఉపాధ్యక్షుడుగా జట్ట రాజు, సలహాదారుగా జట్ట సిద్ధులు, వెంకటాపురం గ్రామ శాఖ అధ్యక్షులుగా మంగ శ్రీనివాసు, ప్రధాన కార్యదర్శిగా వస్పరి సిద్ధులు, యువజన విభాగం అధ్యక్షులుగా మంగకృష్ణ, బేగంపేట అధ్యక్షులుగా బైరా పాండు, ప్రధాన కార్యదర్శిగా గోనె స్వామి, ఉపాధ్యక్షుడిగా బిక్షపతి, యువజన విభాగం అధ్యక్షులుగా అశోక్ లను బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్ ప్రవీణ్ కుమార్, కన్వీనర్ వస్పరి సుధాకర్ కో-కన్వీనర్, గౌర బక్కయ్య, జూకంటివీరయ్య, రేగి సిద్ధులు, పోసికొండ రాములు, పుప్పాల నర్సయ్య బైకని కనకయ్య, చీర మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల అభివృద్ధికి దివీస్ కృషి



నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ మండలం అల్లాపురం కైతాపురం గ్రామాలలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల బాల బాలికలకు దివీస్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ జయంత్ కుమార్ బాల బాలికలకు పరీక్షలు నిర్వహించి న్యూట్రిషన్ కిట్లు, మందులు పంపిణీ చేశారు. అనంతరం పాఠశాలల ప్రధానోపాధ్యాయుల చేత దివీస్ సమకూర్చిన బ్యాగులు, పాదరక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎం.మాధవి, ఎస్.పురుషోత్తం రెడ్డి ఉపాధ్యాయులు పి.జంగాచారి దివీస్ సిఎస్ ఆర్ ఇంచార్జ్ వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ పాల్గొన్నారు

కేన్సర్ బాధితునికి మిత్రుల ఆర్థిక సాయం

నవతెలంగాణ-వలిగొండ రూరల్

గొంతు క్యాన్సర్‌తో బాధపడుతున్న వలిగొండ మండల కేంద్రానికి చెందిన గోగు కుమార్ ఆవేదనను అర్థం చేసుకున్న 10వ తరగతి 2002-03 బ్యాచ్‌కు చెందిన మిత్రులు బుధవారం అతని వైద్య ఖర్చుల నిమిత్తం రూ.50 వేలను అందించి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ గౌస్ బాబా, ధ్యనబోయిన స్వామి, మిర్యాల శ్రీనివాస్, బోల్లు వలిబాష, గొలనుకొండ నరేష్, కూర వలయ్య రామకృష్ణ, కాలనీ వాసులు బత్తిని బాలశెట్టి, బల్గూరు నరేష్ రెడ్డి, వనం నరేష్‌లు పాల్గొన్నారు.

పంచాయతీ పాలకవర్గ సభ్యులకు సన్మానం

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

మండల పరిధిలోని కుంట్లగూడెం గ్రామపంచాయతీ పాలకవర్గం వీడ్కోలు, సన్మాన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నేలపట్ల ఎంపీటీసీ తడక పారిజాతమోహన్ మాట్లాడుతూ పదవీ విరమణ పదవికి కానీ సేవకు కాదన్నారు. ఈ కార్యక్రమంలో కుంట్లగూడెం గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ పృథ్వి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శి కిరణ్ గ్రామ పంచాయతీ తరపున మాజీ సభ్యులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మిర్యాల పారిజాతగోపాల్, మాజీ ఉపసర్పంచ్ జంగిలి మహేష్, కొండ రమేష్, లింగస్వామి, వల్లకాటి రమ్య అనిల్ కుమార్, ఈపూరి కల్పనశేఖర్, బొమ్మిరెడ్డి సుగుణ రవీందర్ రెడ్డి, గంగదేవి పెంటమ్మ నరసింహ కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

15వరకు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు

- జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

గ్రామాలలో (ఈనెల 7 అనగా) బుధవారం నుండి 15వ తేదీ వరకు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు జీ వీరారెడ్డి తెలిపారు. స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా బుధవారం నాడు ఆయన యాదగిరిగుట్ట మండలం సైదాపురం, రాజపేట మండలం చల్లూరు, తుర్కపల్లి మండలం ఇబ్రహింపురం గ్రామాలలో పాల్గొని, డ్రైనేజి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల్లో పారిశుధ్య చర్యలను, మరమ్మత్తు పనులను పరిశీలించారు. నర్సరీలను సందర్శించి ఇంటింటి అవసరాల నిమిత్తము పెంచుతున్న మొక్కలను పరిశీలించారు. అవెన్యూ ప్లాంటేషన్ పనులను, గ్రామ పంచాయితీ కార్యాలయాలలో రికార్డుల అమలును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ ఈనెల 15 వ తేదీ వరకు రోజు వారి చేపట్టవలసిన పారిశుద్య కార్యక్రమాలను గ్రామాలలో అమలు చేస్తామని తెలిపారు. డెంగ్యూ వ్యాప్తి చేసే దోమల వృద్ధి నివారణను అరికట్టేందుకు ప్రతి శుక్రవారం డ్రైడే పాటించి, పాత టైర్లు, ప్లాస్టిక్ బాటిల్స్, పాత కూలర్లు వంటి వాటిలో నిల్వ ఉన్న నీటిని ఖాళీ చేసి శుభ్రం చేయడం, హరితహారంలో పెంచబడుతున్న మొక్కలకు వాటరింగ్ చేపట్టడం, నర్సరీలలో అవెన్యూ ప్లాంటేషన్ మొక్కల పెంపకంతోపాటు ఇంటింటి అవసరాల మొక్కల పెంపకం, నిషేధించబడిన పనికిరాని బావులు, బోరు బావులను గుర్తించి పూడ్చి వేయడం, ఉపయోగంలో లేని అన్ని వ్యక్తిగత మరుగుదొడ్లను ఉపయోగంలోనికి తెచ్చేందుకు అవగాహన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామ సభలలో మత్తు పదార్థాలు, దురలవాట్ల వలన జరిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కలిగించడం జరుగుతుందని, పారిశుద్య కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్న గ్రామ పంచాయితీ సిబ్బందికి, పారిశుద్య కార్మికులకు సన్మానం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత గ్రామ పంచాయితీల ప్రత్యేక అధికారులు, పంచాయితీ సెక్రటరీలు, సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
గురువారం | ఫిబ్రవరి 08, 2024 | www.navatelangana.com

రావి నారాయణరెడ్డి విగ్రహం ఏర్పాటు కోరుతూ వినతి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

హైదరాబాద్‌లో ట్యాంక్ బండ్‌పై రావి నారాయణరెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, రాయగిరిలో క్రీడా ప్రాంగణానికి నామకరణం చేయాలని కోరుతూ రావి నారాయణరెడ్డి సేవా సంస్థ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించి కలెక్టరు వినతిపత్రం సమర్పించారు. సంబంధిత వినతి పత్రాన్ని కలెక్టర్ పొలిటికల్ సెక్రటరి, తెలంగాణ సెక్రటేరియట్‌కు పంపించినట్లు సంస్థ నిర్వాహకులు తెలిపారు. గతంలోనే సంస్థ సభ్యులు స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసినట్లు దానికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి త్వరలోనే నిర్ణయం తీసుకుంటారని తెలిపారు

రేవంత్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-నిడమనూరు



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బుధవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంకతి సత్యం ఆధ్వర్యంలో నాయకులు హైదరాబాదులోని రేవంత్ రెడ్డి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీని నమ్మి ప్రభుత్వం ఏర్పాటుకు కృషి చేసిన నాయకులకు ప్రజలకు ఈ సందర్భంగా వారు ధన్యవాదాలు తెలియజేశారు. రేవంత్ రెడ్డిని కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ శ్రీనివాస్ రెడ్డి పిసిసి డెలిగేట్ సభ్యులు ముంగి శివ మారయ్య పాల్గొన్నారు.

సంక్షేమపాలన అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్



ప్రజల కోసం సంక్షేమపాలన అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలో వంద పడకల ప్రభుత్వ వైద్యశాలకు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో పాటు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి శంకుస్థాపన నిర్వహించి మాట్లాడారు.మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలతో రాజకీయ సంబంధమే కాదు కుటుంబ సంబంధం ఉందన్నారు. ప్రజల కష్ట సుఖాల్లో తాము భాగస్వాములుగా ఉంటామన్నారు.తాను మంత్రిగా ఉన్నప్పుడు శాంతినగర్ లో నాటి సీఎం రాజశేఖర్‌రెడ్డితో ఉత్తమ్‌పద్మావతి లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేశామన్నారు.కానీ పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం ఆ లిఫ్ట్ ఇరిగేషన్ అభివృద్ధి చేయకుండా మూలన పడేసిందన్నారు.ఎమ్మెల్యే పద్మావతి ఉత్తం అభ్యర్థన మేరకు లిఫ్ట్ ఇరిగేషన్ అభివృద్ధికి రూ.5 లక్షల మంజూరు చేశానన్నారు.. మండలంలోని రెడ్లకుంట చుట్టుపక్క గ్రామాల రైతుల 30 ఏండ్ల ఆకాంక్ష రెడ్లకుంట పక్కన వాగు నుండి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీరందించేందుకు రూ.47 కోట్లు మంజూరు చేశానని తెలిపారు.లిఫ్ట్ ఇరిగేషన్‌తో 5000 ఎకరాల భూమి సస్యశ్యామలమవుతుందన్నారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ సహకారంతో కోదాడ ప్రభుత్వ వైద్యశాల 100 పడకల వైద్యశాలగా ఏర్పాటు చేసేందుకు రూ.24 కోట్లు మంజూరు చేయించానని తెలిపారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సుధీర్ రాజకీయ అనుభవం కలిగిన ఉన్నతమైన వ్యక్తిత్వం కలిగిన రాజకీయ నాయకులని కితాబిచ్చారు.ఆయన సహకారంతో కోదాడ,హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ విద్యా, వైద్యం రెండు ప్రభుత్వ బాధ్యత అన్నారు.ప్రభుత్వ వైద్యశాలల ద్వారా ప్రజలకు నాణ్యమైన వైద్యం అందిస్తామన్నారు ఆ దిశలో వైద్యాధికారులు పనిచేయాలన్నారు . కోదాడ ప్రభుత్వ వైద్యశాలను 100 పడకల వైద్యశాలగా మార్చేందుకు రూ.24కోట్లు మంజూరు చేశానని తెలిపారు. ఏడాదిలోపుల వందపడకల వైద్యశాల నిర్మాణం పూర్తి చేసి తిరిగి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి వైద్యశాలను ప్రారంభిస్తామన్నారు.మంత్రి తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేరులోనే కాదు వ్యక్తిగా ఉత్తముడని కొనియాడారు.మంచి పాలకులను కోదాడ ప్రజలు ఎన్నుకున్నారని ప్రశంసించారు. ప్రాజెక్టులను నిండా నీళ్లు ఉండి ఆ శాఖ బాగుంటే తన శాఖ బాగుంటుందని మొత్తం బాగుంటే తాను బాగుంటానని, తాను బాగుంటే రైతులు బాగుంటారని సభలో నవ్వులు పూయించారు. 1983 నుండి రాజకీయాల్లో ఉన్నానని ఖమ్మం కోదాడ వేరు కావని ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆ తర్వాత తెలుగుదేశం పాలనలో కోదాడ నియోజకవర్గం ప్రజలతో అనుబంధం ఎంతో ఉందన్నారు. మంత్రిగా రహదారుల విషయంలో ఖమ్మం నల్గొండ జిల్లాలో రహదారుల అభివృద్ధికి కృషి చేశానన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పద్మావతి, కలెక్టర్ వెంకట్రావు, ఆర్డీవో సూర్యనారాయణ, వైద్యశాఖ కార్యదర్శులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

30పడకల వైద్యశాలగా మార్చాలని వినతి

మునగాల:ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవ లు అందించేందుకు మండల కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్‌ను 30 పడల హాస్పిటల్‌గా మార్చాలని స్థానిక కాంగ్రెస్ నాయకులు కోరారు.ఈ మేరకు బుధవారం కోదాడ ఎమ్మెల్యే ఎన్.పద్మావతిరెడ్డి సహకారంతో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజన ర్సింహకు కాంగ్రెస్ మండల నాయకులు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ యలక బిందు నరేందర్‌రెడ్డి,జెడ్పీటీసీ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొప్పుల జైపాల్‌రెడ్డి, జిల్లా, మండల నాయకులు కాసర్ల కోటేశ్వరరావు, ఉప్పుల జానకిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు కోమ్ము ఈదారావు పాల్గొన్నారు.


ఆర్ఎంపీ, పీఎంపీల సమస్యలు పరిష్కరించాలని వినతి

హుజూర్‌నగర్ : కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన విధంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 40 వేల మంది ఆర్ఎంపీ,పీఎంపీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆర్ఎంపీ,పీఎంపీల అసోసియేషన్ సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షుడు నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ మన్సూర్ అలీ పట్టణానికి వచ్చిన వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు వినతిపత్రం అందజేశారు.గ్రామీణ ప్రాంతంలో నిత్యం తమ పరిధిలో అనేక విధాలైన వైద్య సేవలు అందిస్తున్న ఆర్ఎంపీ, పీఎంపీలకు ప్రభుత్వం సరైన గుర్తింపుని ఇవ్వడం లేదన్నారు.పారామెడికల్ డిప్లమా కోర్సులు చేసి ఉన్నత చదువులు చదివి అర్హులై ఉన్నవారికి పల్లె బస్తీ దవాఖానలో నియామకం చేపట్టే విధంగా ప్రభుత్వం సంబంధిత శాఖకు ఆదేశాలివ్వాలని కోరారు.

బాల్క సుమన్‌వి బలుపు మాటలు

- కాంగ్రెస్ సైన్యం తలుచుకుంటే గ్రామాల్లో తిరగరు
- ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

నవతెలంగాణ-ఆలేరు



పదేండ్ల పాటు అధికారంలో ఉన్న కాలంలో అహంకారంతో కేసీఆర్ వాడిన భాషనే మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ నేర్చుకున్నారని, ఆవు చేలో మేస్తే దూడ గట్టున మేస్తుందా అన్న సామెత వీరికి బాగా సూటవుతుందని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ఎద్దేవా చేశారు. బాల్క సుమన్‌వి బలుపు వ్యాఖ్యలు అనీ, సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించడం, మీటింగ్‌లో చెప్పులు చూపించడం వంటి విపరీత పోకడలు బీఆర్ఎస్ పార్టీ సంస్కృతికి నిదర్శనమన్నారు. సీఎంను ఇంలాంటి విపరీత వ్యాఖ్యలు చేయడం తెలంగాణ ప్రజానీకాన్ని అవమానించడమే అని ఆవేదన వ్యక్తం చేశారు. నవతెలంగాణతో బుధవారం ఆయన మాట్లాడుతూ... అధికారం కోల్పోయిన బీఆర్ఎస్ నాయకులు మతిభ్రమించి అడ్డుగోలుగా వ్యవహరిస్తున్నారనీ, వీరిని పిచ్చికుక్కల్లా భావించి పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు బొంద పెడతారని హెచ్చరించారు. తెలంగాణ ప్రజల ఆర్థిక అభివృద్ధికి కాంగ్రెస్ నాయకులమైన మేము గుంపు మేస్త్రీలుగానే పనిచేస్తామని అన్నారు. ఎన్నికల్లో ఓటమి చెందిన బాల్క సుమన్ పిచ్చి పట్టిన కుక్కలా వ్యవరిస్తున్నారని విమర్శించారు. ఇలాంటి మాటలు రేవంత్‌రెడ్డికి ఆశీర్వాదాలుగానే పనిచేస్తాయన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఉనికి కోల్పోనున్న విషయం ముందుగానే ఊహించి ఆ పార్టీ కార్యకర్తల్లో ధైర్యం నింపేందుకు ఇలాంటి చౌకబారు మాటలు మాట్లాడడం తెలంగాణ ప్రజలు హర్షించరని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా గెలవకపోవడంతో పాటు మళ్లీ ఐదేండ్లకు వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి ఆ పార్టీ కనుమరుగు కావడం ఖాయం అని స్పష్టం చేశారు. భవిష్యత్తులో జాతీయ పార్టీల దే హవా కొనసాగుతుందని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో వేణుగోపాల్, శ్రీకాంత్ చారి మరణాలకు బాల్క సుమన్ కారణమని ఆరోపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బలుపు సుమన్ తెలంగాణ ప్రజలకు భేషరతుగా క్షమాపణ చెప్పాలన్నారు. కేటీఆర్ వదిలేసిన ఎంగిలి పండ్లు తింటున్న బాల్క సుమన్ బానిస బతుకు నుండి విముక్తి పొందాలని ప్రార్థిస్తున్నానని అన్నారు. ప్రజల మద్దతు కోల్పోయిన కెసిఆర్, కేటీఆర్ ప్రజా సమస్యలు మాట్లాడకుండా ప్రభుత్వానికి సూచనలు చేయకుండా దోచుకున్న లక్ష కోట్ల రూపాయల నుండి ప్రజల దృష్టి మళ్లించేందుకే తమ తాబేదారులతో చౌక బారు మాటలు మాట్లాడిస్తున్న విషయం ప్రజలు గుర్తించాలన్నారు. అధికారంలో ఉన్నప్పుడు కెసిఆర్, కేటీఆర్ ప్రతిపక్ష నాయకులను, ప్రజలను, విలేకరులను సన్నాసులు, దద్దమ్మలు, కుక్కలు, రండగాళ్లు, పీకనికి వచ్చారా' అంటూ దుర్భాషలాడిన వీరికి మొన్నటి ఎన్నికల్లో చెప్పుతోకొట్టి బాగా బుద్ధి చెప్పినట్టయిందన్నారు. అయినా వారికి ఇంకా బుద్ధి రావడం లేదని అన్నారు. కాంగ్రెస్ సైన్యం తలుచుకుంటే బీఆర్ఎస్ నాయకులను గ్రామాల్లో పిచ్చికుక్కలను తరిమినట్టు తరుముతారని హెచ్చరించారు.

ఇండ్లు కేటాయిస్తారా...లేదా..?

- ఆందోళనలో డబుల్‌బెడ్‌రూం లబ్దిదారులు
- 2023 లో లబ్దిదారులను ఎంపిక చేసిన అధికారులు
- సూర్యాపేట పట్టణంలో 804 మందికి పట్టాల పంపిణీ
- నిర్మాణం పూర్తి కాకుండానే పట్టాల పంపిణీ

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



సూర్యాపేట జిల్లా కేంద్రంలో రెండు పడుక గదుల ఇండ్ల కోసం ఎదురుచూస్తున్న లబ్దిదారులకు నిరాశే మిగులుతోంది. ఇండ్ల కోసం దరఖాస్తులు చేసుకొని గత కొన్ని సంవత్సరాలుగా ఆశగా చూస్తున్న పేదలకు ఎన్నికల ముందు ఇండ్లు అందినట్టే అనిపించినా.నేటిక ఆ ఆశ నేరవేరలేదు.ఇప్పుడు ఇక్కడి పరిస్థితి చూస్తుంటే ఉన్న ఆశలు కూడా ఆవిరై పోతున్నాయి. కాగా ఇండ్ల కోసం కోసం ఎదురు చూస్తున్న నిరుపేదలను బీఆర్ఎస్ ప్రభుత్వం దగా చేసిందనే విమర్శలు వస్తున్నాయి. నిబంధనలు విరుద్ధంగా పూర్తికాని ఇండ్ల కోసం లబ్దిదారులను ఎంపిక చేసి, అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్లు దండుకుందనే అపవాద మూటకట్టుకున్నది.

ఇండ్లకోసం 7వేల మంది దరఖాస్తులు..

సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకోసం 7వేల మంది దరఖాస్తులు పెట్టుకున్నారు.ఇందులో 2,716 మంది అర్హులని రెవెన్యూ అధికారులు గుర్తించారు.గతేడాది అక్టోబర్ 1న కలెక్టరేట్‌లో డ్రా తీసి 804 మంది లబ్దిదారులను ఎంపిక చేశారు. అక్టోబర్ 2న సూర్యాపేటలో మాజీ మంత్రి కేటీఆర్ తో కలిసి వారికి పట్టాలు పంచారు. కానీ ఇండ్లను కేటాయించలేదు. లబ్దిదారులు ఎంతో ఆనందంగా ఇండ్ల వద్దకు వెళ్లి చూస్తే సగంలో నిలిచిపోయిన పిల్లర్లు, మొండి గోడలు, తలుపులు, కిటికీలు లేని గదులు దర్శణమిస్తున్నాయి. కాగా పూర్తికాని ఇండ్లను ఎలా అలాట్ చేయాలో తెలియక అధికారులు తలలు పట్టుకుంటున్నారు. పట్టాలు అందుకున్నవారికి ఇండ్లు కేటాయిస్తారో లేదోనని లబ్దిదారుల ఆందోళన చెందుతున్నారు.

సూర్యాపేట పట్టణంలో 939 ఇండ్లకు శంకుస్థాపన

ఇండ్లు లేని పేదల కోసం సూర్యాపేట జిల్లా కేంద్రంలో 939 ఇండ్లు నిర్మించాలని గత ప్రభుత్వం నిర్ణయించింది. 2017లో శంకుస్థాపన చేసి, పనులను ప్రారంభించింది. ఇందులో గాంధీనగర్ లో 75, కేసారంలో 480, ఇందిరమ్మకాలనీ ఫేజ్3లో 384 రెండు పడుక గదుల ఇండ్లు నిర్మించాల్సి ఉంది. గడిచిన ఆరేండ్లలో ఇందిరమ్మ కాలనీ తలపెట్టిన 384 ఇండ్లు మాత్రమే పూర్తయ్యాయి. మిగిలిన రెండు చోట్ల ఒక్క ఇల్లు కూడా పూర్తి కాలేదు. గాంధీనగర్‌లో మొత్తం 75 ఇడ్లకు గాను 48 ఇండ్ల పనులు ప్రారంభించగా, 28 ఇండ్ల పనులు మధ్యలోనే నిలిచిపోయాయి. 20 ఇండ్లు నేటికీ పిల్లర్ల స్టేజీలోనే ఉన్నాయి. 27 ఇండ్లను మొత్తానికే నిర్మాణం ప్రారంభం చేయలేదు. కేసారం వద్ద నిర్మిస్తున్న 480 ఇండ్ల పనులు ఇప్పటి వరకు 70శాతమే పూర్తయ్యాయి. ప్రభుత్వం సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో కాంట్రాక్టర్లు ఏడాది కింద పనులను ఆపేశారు.

ఇండ్లు కేటాయించాలని కోరుతున్న లబ్దిదారులు

కేవలం రాజకీయ ఒత్తిళ్లతోనే అధికారులు పూర్తికాని ఇండ్లకు లబ్దిదారులను ఎంపిక చేవారనే విమర్శలు ఉన్నాయి. నిర్మాణం, ఇతర పనులు పూర్తయ్యాక ఆర్అండ్‌బీ అధికారులు ఇండ్లను రెవెన్యూ అధికారులకు అప్పగించాలి.తర్వాతే లబ్దిదారుల ఎంపిక చేపట్టాలి. కానీ ఇక్కడ అలా జరుగలేదు.ఇండ్ల నిర్మాణం పూర్తి కాకుండానే పట్టాలు ఇచ్చేశారు.మిగిలిన పనులు పూర్తి చేయాలంటే కాంట్రాక్టర్లకు పెండింగ్ బిల్లులు చెల్లించాల్సి ఉంది.ఈ వ్యవహారంపై కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోనని ఆసక్తిగా మారింది.అయితే రాజకీయాలతో సంబంధం లేకుండా లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేసిన 804 మంది అర్హులకు ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి కేటాయించాలని లబ్దిదారులు కోరుతున్నారు.

చమురు పైప్‌లైన్ ప్రాంతంలో ఎలాంటి తవ్వకాలు జరపొద్దు

- ఆర్డీవో కేవీ జగన్నాథరావు

నవతెలంగాణ రామన్నపేట



గ్యాస్, పెట్రోల్, డీజిల్ ఇతర చమురు పైపులైన్ల మార్గంలో 18 మీటర్ల వెడల్పున బోర్ వేయడం, సాగునీటి పైప్లైన్లు కోసం, నిర్మాణాల కోసం త్రవ్వకాలు సరిపోద్దని, బేస్మెంట్లు, రోడ్లు, చెట్లు నాటుట, కాలువలు త్రవ్వుట వంటివి చేయరాదని చౌటుప్పల్ ఆర్డీవో కేవీ జగన్నాథరావు, హెచ్పీసీఎల్ డీజీఎం టి రఘుపతి, గేయిల్ డీజీఎం యోగేష్ గౌతమ్ అన్నారు. బుధవారం మండలంలోని బోగారం గ్రామ సమీపంలో హెచ్పీసీఎల్, గెయిల్ ఆధ్వర్యంలో ఆఫ్ సైట్ మాక్ డ్రిల్, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్యాస్, చమురు పైప్ లైన్ ప్రమాదవశాత్తు లీకేజ్ అయితే ప్రజలు, కంపెనీ సిబ్బంది, అధికారులు, ఇతర డిపార్ట్మెంట్ వారు తీసుకోవలసిన జాగ్రత్తలపై పైప్ లైన్ ప్రాంతాల ప్రజలకు, రైతులకు (సైట్ మాక్ డ్రిల్) కళ్లకు కట్టినట్టుగా క్షేత్రస్థాయిలో ప్రదర్శన నిర్వహించి, అవగాహన కల్పించారు. రామన్నపేట మండలంలో ఉత్తటూరు, ఇస్కిల్ల, జనంపల్లి, రామన్నపేట, నీర్నముల, బోగారం, నిధాన్ పల్లి, సిరిపురం, వెల్లంకి, సర్నేనిగూడెం గ్రామాల గుండా పైప్ లైన్లు ఉన్నాయన్నారు. పూర్తి అవగాహనతో ఉండాలని నష్టం కలిగిస్తే చట్టపరంగా శిక్షలు కూడా ఉంటాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్ శ్రీలక్ష్మి, డి సి ఎస్ ఓ ఇన్స్పెక్టర్ వి పూర్ణచంద్రరావు, ఎన్ డి ఆర్ ఎఫ్ ఇన్స్పెక్టర్ గౌతం కుమార్, జిల్లా అసిస్టెంట్ ఫైర్ ఆఫీసర్ అశోక్ రెడ్డి, జడ్పీ సీఈవో సిహెచ్ కృష్ణ రెడ్డి, డిప్యూటీ చీఫ్ ఫ్యాక్టరీ ఇన్స్పెక్టర్ శ్రీదేవి, సిఐ ఎన్ వెంకటేశ్వర్లు, స్థానిక తహసిల్దార్ లాల్ బహదూర్, ఎంపీడీవో జలంధర్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ కరుణాకర్, ట్రాన్స్కో ఏడీఈ కరుణాకర్ రెడ్డి, ఐ ఓ సి ఎల్ జి ఎం శర్మ, బిపిసిఎల్, ఐఓసీఎల్, హెచ్పీసీఎల్, అధికారులు పాల్గొన్నారు.

నేడే పీఏసీఎస్ చైర్మెన్ పై అవిశ్వాసం

నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి

మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ప్రస్తుత చైర్మెన్ పై గురువారం సహకార సంఘం అధికారి సమక్షంలో అవిశ్వాస తీర్మానం జరుగనుంది. 2020 సంవ త్సరం ఫిబ్రవరి నెలలో జరిగిన పీఏ సీఎస్ ఎన్నికలలో మొత్తం 13మంది డైరెక్టర్లకు గాను బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులలో 10మంది డైరెక్టర్లుగా గెలవడంతో చైర్మెన్, వైస్ చైర్మెన్ పదవులను బీఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకొగా, ప్రస్తుత చైర్మెన్‌ను పదవీచిత్తున్ని చేయాలనే ఉద్దేశంతో స్వపక్షంలోని విపక్ష గ్రూపుపోరు మెజారిటీ డైరెక్టర్లు గత నెల 19వ తేదిన జిల్లా సహకార సంఘం అధికారి కిరణ్ కుమార్ కు అవిశ్వాస తీర్మాన ప్రతులను అందజేశారు. గురువారం అవిశ్వాసానికి అనుమతి ఇవ్వడంతో ఉత్కంఠ నెలకొంది. ఇరు వర్గాలు డైరెక్టర్లను క్యాంపులకు తరలించి డబ్బు, విందు, వినోదాలతో మచ్చిక చేసుకునట్లు వినికిడి. ప్రస్తుత చైర్మెన్,వైస్ చైర్మెన్లు కాంగ్రెస్ పార్టీకి చెందిన డైరెక్టర్ల సహకారంతో అవిశ్వాస ఎత్తుగడలను చిత్తు చేయడానికి పావులు కదుపుతున్నట్లు తెలుసుకొని విపక్ష వర్గం అప్రమత్తమైనట్లు సమాచారం. వీరి మధ్య ఉన్న గ్రూపు పోరును కాంగ్రెస్ పార్టీ నేతలు తమకు అనుకూలంగా మార్చుకునేందుకు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తుంది.

సమగ్రమైన చేనేత పాలసీ రూపొందించాలి



- చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్

నవతెలంగాణ-భువనగిరిరూరల్

సమగ్రమైన చేనేత పాలసీ రూపొందించాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ అన్నారు. బుధవారం తెలంగాణ చేనేత కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లాకమిటి అధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్బంగా గంజి మురళీధర్ మాట్లాడుతూ చేనేత సహకార సంఘాల్లో నిలువ ఉన్న కార్మికుల వద్ద ఉన్న చేనేత వస్త్రాలను ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాల తరహాలో కొనుగోలు చేసి కార్మికులకు పని కల్పించాలని కోరారు. చేనేత సహకార సంఘాల ఎన్నికలు జరిపించి టెస్కో పాలకవర్గాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర బడ్జెట్లో రూ.1200 కోట్లు కేటాయించి వృత్తిరక్షణ వృత్తిదారుల సంక్షేమం కోసం ఖర్చు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ చేనేత కార్మిక సంఘం,జిల్లా అధ్యక్షులు గుర్రం నర్సింహ, జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు, జిల్లా కమిటీ సభ్యులు, బొడ ఆంజనేయులు, గట్టు రాజులు పాల్గొన్నారు.

పథకాల అమలు కోరుతూ తహసీల్దార్‌కు వినతి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను అమలు పరచాలని కోరుతూ తెలంగాణ మహిళా సమాఖ్య యాదాద్రి భువన జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఆలేరు మండలంలో ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. 6 గ్యారెంటీ పథకాలను అమలు పరచాలని, గ్రామాలలో బెల్ట్ షాపులను నిషేధించాలని, మహిళలకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి బండి జంగమ్మ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మార్పూరు జానమ్మ, సరల,జాంగిర్, బి నాగమణి, లక్ష్మి ,విజయ, జ్యోతి, శోభ, లక్ష్మి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్, పట్టణ కార్యదర్శి గొట్టిపావుల శ్రీనివాసరాజు, కృష్ణ చారి, బొడ్డు ఆంజనేయులు, పెద్ద ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



ప్రశ్నిస్తే భౌతిక దాడులా ?

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్‌ను దూషిస్తే చూస్తూ ఊరుకునేది లేదని, ప్రశ్నిస్తే భౌతికదాడులకు పాల్పడడం ఏంటని జడ్పీటీసీ తోటకూరి అనురాధ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ గడ్డమీది రవీందర్ గౌడ్ అన్నారు. బుధవారం గుట్టలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, కాంగ్రెస్ నేతలు మాట్లాడిన తీరును వారు తప్పు బట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో దాడులు, తిట్లు, చెప్పులతో కొట్లాడుడే తప్ప అభివృద్ధి ప్రస్తావన రావడం లేదన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ కాటం రాజు, బీఆర్ఎస్ పట్టణ సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరి, మహిళ విభాగం పట్టణ మాజీ అధ్యకురాలు ముఖ్యర్ల అండాలు, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కళ్లెం స్వాతి, జిల్లా నాయకులు ఆరె యాదగిరి గౌడ్, పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు ముఖ్యర్ల సతీష్ యాదవ్, పేరబోయిన సత్యనారాయణ, పాండవుల భాస్కర్ గౌడ్, ముక్యర్ల శ్రీశైలం యాదవ్,మాటూరి బాలయ్య గౌడ్,కొన్యాల నర్సింహారెడ్డి,అంకం నర్సింహ,గడ్డం చంద్రం గౌడ్, బండి వాసు గౌడ్,మిట్ట అనిల్ గౌడ్,నర్సింహచారి తదితరులు పాల్గొన్నారు

ఘనంగా సుపరిపాలనా దినోత్సవం

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



పట్టణంలోని జెడ్పీహెచ్ఎస్‌లో బుధవారం స్వపరిపాలనా దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వివిధ శాఖల అధికారులుగా వ్యవహరించారు. ప్రతిభ కనబర్చిన వారికి బహు మతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ శ్రీనివాసులు, ఉపాధ్యాయలు కొర్రలోకియా నాయక్, అక్కిరెడ్డి, శ్రీపతిరావు, నీరజ, సౌజన్య, ఎబినేజర్, జగదీష్ ,దేవకుమార్, నల్ల నరసింహ, రమాదేవి, అశోక్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన ఆర్డీఓ



నవతెలంగాణ-రాజపేట

మండలంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని బుధవారం భువనగిరి ఆర్డిఓ అమరేందర్ తనిఖీ చేసి కార్యాలయంలోని రికార్డులను పరిశీలించారు. ఈనెల15 వరకు జరిగే పారిశుద్ధ్య వారోత్సవాల్లో భాగంగా పాల్గొని, మండలంలో జరిగే సమ్మక్క సరక్క జాతర ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ దామోదర్ యాదవ్, ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్, గుట్ట రూరల్ సీఐ వేణుగోపాల్, ఎస్ఐ సుధాకర్ రెడ్డి, ఆర్.ఐ రమేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

అధికారులు జవాబు దారితో పని చేయాలి

నవతెలంగాణ-దేవరకొండ

అధికారులు జవాబుదారీతో పనిచేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శకతకు పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. బుధవారం స్థానిక సాయి శివ గార్డెన్‌లో నియోజకవర్గ పరిధిలో గల గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆచప మాట్లాడారు. గ్రామాలలో ఎటువంటి సమస్యలు రాకుండా అధికారులు జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ సంవత్సరం వర్షాభావ పరిస్థితుల కారణంగా, నాగార్జున సాగర్ లో నీటి లభ్యత లేనందున తాగునీటి సమస్య తలెత్తే అవకాశం ఉన్నందున అధికారులు ముందు జాగ్రత్తతో ఉండాలని తాగునీటి ఇబ్బందులు రాకుండా చూడాలని కోరారు. అదే విధంగా గ్రామాలలో కల్పించిన మౌలిక సదుపాయాల గురించి ప్రత్యేక అధికారులు తమకు కేటాయించిన గ్రామాలలో పర్యటించి సమస్యలను గుర్తించి పరిష్కరించాలన్నారు. అనంతరం ప్రభుత్వం మినీ అంగన్వాడీలను ఇటీవల అంగన్వాడీ టీచర్ లుగా అప్‌గ్రేడ్ చేసినందున, వారికి అంగన్వాడీ టీచర్ లుగా నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీ లు, పీఏసీఎస్ చైర్మన్‌లు, ఎంపీటీసీలు మరియు అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థినుల మృతిపై సమగ్ర విచారణ చేపట్టాలి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

యాదాద్రి భువనగిరి జిల్లాలోని సాంఘిక సంక్షేమ హాస్టల్లో విద్యార్థునుల ఆత్మహత్య ఘటనపై ఎంఆర్పిఎస్ నాయకులు బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత్ జండగేని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాధిత కుటుంబనికి జిల్లా కలెక్టర్ ప్రత్యేక నిధి ద్వారా 10 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలనీ, రెండు కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలనారు. సంక్షేమ హాస్టల్ ల్లా అభివృద్ధికి కలెక్టర్ స్థాయి అధికారి తో కూడిన కమిటీ వెయ్యాలనీ, హాస్టల్ వార్డెన్ హాస్టల్ లో ఉండి రోజువారీగా తనికి చేసి, విద్యార్థులకు భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్రస్వామి , ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ, పొద్దుటూర్ గ్రామ మాజీ సర్పంచ్ దుబ్బ లింగం , సోలిపేట్ మాజీ ఎంపీటీసీ మందాల రామస్వామి, కోళ్ల జహంగీర్ , కుశంగాల కుమార్ మాదిగ లు పాల్గొన్నారు.

బహిరంగ సభ విజయవంతం చేయండి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

నల్లగొండ, ఖమ్మం, రంగారెడ్డి హైదరాబాదు జిల్లాల సాగునీటి, తాగునీటి అవసరాలు తీర్చే కృష్ణానది (కెఆర్ఎంబి)పై ఉన్న ప్రాజెక్టులను కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రానికి అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ ఈనెల 13వ తేదీన నల్లగొండలో బీఆర్ఎస్ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న బహిరంగ సభ విజయవంతం చేయాలని, ఆలేరు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గంగుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో ఆ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మండల పార్టీ అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు వడ్ల శోభన్ బాబు, ఆలేరు మండల రైతు కన్వీనర్ మాజీ సర్పంచ్ కోటగిరి పండరి, మాజీ సర్పంచ్ ఏసి రెడ్డి మహేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోరుకొప్పులకిష్టయ్య, కొలనుపాక గ్రామ శాఖ అధ్యక్షులు జంగస్వామి, మండల యూత్ ప్రెసిడెంట్ ఐల కృష్ణ, గ్రామశాఖ అధ్యక్షులు మధు, గణేష్, కాలేంధర్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
గురువారం | ఫిబ్రవరి 08, 2024 | www.navatelangana.com

రూ.500కు గ్యాస్ సిలిండర్ పథకాన్ని అమలు చేయాలి

భువనగిరి: రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన హామీల్లో ఒకటైన రూ.500కే వంట గ్యాస్ హామీని తక్షణమే అమలు చేయాలని తెలుగు మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు సోమన సబితా డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సరస్వతి ఎంటర్ప్రైజెస్ ఇండియన్ గ్యాస్ కార్యాలయం ముందు తెలంగాణ మహిళా సంఘం ఆధ్వర్యంలో మహిళలు ధర్నా నిర్వహించి మాట్లాడారు. గ్యాస్ కృత్రిమ కొరతను సృష్టిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. గ్యాస్‌కు వేలిముద్ర కేవైసీని ప్రతి ఇంటికి వెళ్లి తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి దిండిగళ్ళ రుక్మిణి, మహమ్మద్ రేష్మ, వనం పూజిత, గజ్జి, అలివేలు, మౌనిక పాల్గొన్నారు.

మున్సిపాలిటీ యాప్‌పై అవగాహనా కార్యక్రమం

నవతెలంగాణ-భువనగిరి

పౌర సేవలతో పాటుగా సెప్టిక్ ట్యాంక్లను ఖాళీ చేయించడానికి ప్రత్యేకమైన లింకును ఏర్పాటు చేస్తే భువనగిరి మున్సిపల్ మున్సిపాలిటీ యాప్‌పై మున్సిపల్ కమిషనర్ బి నాగిరెడ్డి ఆధ్వర్యంలో అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా వర్క్‌షాప్‌లో అవగాహన కల్పించారు. ఈ యాప్‌లో ముఖ్యంగా పౌర సేవలతో పాటుగా సెప్టిక్ ట్యాంక్లను ఖాళీ చేయించడానికి ప్రత్యేకమైన లింకును అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. ప్రజలకు ఏదైనా అవసరం ఏర్పడినప్పుడు అట్టి యాప్ ద్వారా ఫిర్యాదును నమోదు చేసుకోవచ్చన్నారు. సత్వరమైన సేవలు పొందటానికి వీలు కలుగుతుందని కమిషనర్ తెలిపారు. ఇట్టి వర్క్ షాప్ ప్రతినిధులు చిరంతన, ఓం ప్రకాష్, అవినాష్ ఎస్సై ప్రసాద్ దోసపాటి శ్రీనివాస్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మా స్కూల్‌కు నీళ్లు రావడం లేదు సారూ..

నవతెలంగాణ-చింతపల్లి

మాస్కూల్‌కు నీళ్లు రావడంలేదని మండలంలోని తక్కల్లపల్లి గ్రామానికి చెందిన ప్రాథమిక పాఠశాల విద్యార్థులు పేర్కొంటున్నారు. ఒకటో తరగతి నుంచి ఏడో తరగతి వరకు 32 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. వారం నుండి ప్రాథమిక పాఠశాల ఉన్నటువంటి సాగర్ నీళ్ల ట్యాంకుపూర్తిగా ఎండిపోయినప్పటికీ, కనీసం నీళ్లు తెచ్చే దుస్థితి లేదని పేర్కొంటున్నారు. బాత్రూం సంపులోని నీళ్ల ట్యాంక్ నుండి వచ్చే నల్లా నీళ్లు తాగుతున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏడో తరగతికి చెందిన శివ, ఆరవ తరగతి చెందిన మణి చరణ్ లు ప్రతిరోజు నీళ్ల తేవాలని వంతుల వారిగా బాటిల్లో తెచ్చుకోవాలని చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎవరికైనా చెబితే మీ తాట తీస్తామని ఉపాధ్యాయులు హెచ్చరిస్తున్నారని పేర్కొన్నారు. సాక్షాత్ దేవరకొండ శాసనసభ్యులు అంబేద్కర్ విగ్రహావిష్కరణలకు వచ్చి విద్యార్థులు, బాటిల్స్ పట్టుకొని రోడ్లమీద తిరగడం గమన అర్థమైంది. ఇలా ఎందుకు తిరుగుతున్నారని నవతెలంగాణ విలేకర్ అడగగా గతవారం నుంచి కృష్ణ వాటర్ రావట్లేదని ఎవరికి చెప్పినా వినిపించుకోవటం లేదని, మమ్ముల ఏం చేయమని అంటావు అని సమాధానం చెబుతున్నారు.



బాటిల్‌లో తెచ్చుకుంటున్నాం : శివ ఏడవ తరగతి

గత వారం నుండి సాగర్ నీళ్ల రాకపోవడంతో బాటిల్లో నీళు తెచ్చుకుంటున్నాం. టీచర్లు మాత్రం ఫిల్టర్ వాటర్ తెచ్చుకొని తాగుతున్నారు.

వంతుల వారిగా తీసుకురావాలంటున్నారు..
మని చరణ్ ఆరో తరగతి

నాతో కూడా మా స్నేహితులు కూడా ప్రతిరోజు వంతుల వారిగా వాటర్ బాటిల్ లో వాటర్ తీసుకురావాలంటున్నారు. మధ్యాహ్నం భోజనం కూడా వాటర్ లేనిది భోజనం పెట్టడం లేదు.

ఎంఈఓ పర్యవేక్షణ చేయాలి
బీజేపీ దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు గాదరి జంగయ్య

మూడు నాలుగు మండలాలకు ఒక ఎంఈఓ ఉన్నప్పటికీ ఎంఈఓ మాత్రం పిల్లల జీవితాలతో ఆటలాడుకుంటున్నారు. తక్షణమే అన్ని స్కూళ్లలో ఎంఈఓ పర్యవేక్షణ చేసి విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలి. లేటుగా వస్తున్న టీచర్లపై చర్యలు తీసుకోవాలి.

పారదర్శకంగా ఈవీఎంల తనిఖీ



•జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు

నవతెలంగాణ-భువనగిరిరూరల్

పారదర్శకంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల మొదటి దశ తనిఖీ పనులు జరుగుతున్నట్లు జిల్లా రెవిన్యూ ^నపు కలెక్టరు ఏ భాస్కరరావు తెలిపారు. బుధవారం నాడు కలెక్టరేటు కార్యాలయంలో వున్న ఇవిఎం యంత్రాల గోదాములో జరుగుతున్న ఇవిఎం యంత్రాల మొదటి దశ తనిఖీ (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల ఫస్ట్ లెవల్ చెకింగ్) పనులను ఆయన పర్యవేక్షించారు. ఈనెల 5 వ తేదీ నుండి 12 వ తేది వరకు చేపట్టిన ఎఫ్ఎల్. సి కార్యక్రమంలో ఇసిఐఎల్ కు చెందిన 8 మంది ఇంజనీర్లు పరిశీలిస్తున్నారని, ఇప్పటి వరకు 1556 బ్యాలెట్ యూనిట్లకు గాను 380 యూనిట్లు, 736 కంట్రోల్ యూనిట్లకు గాను 371 యూనిట్లు, 895 వివిప్యాట్లకు గాను 366 వివిపాట్లను పరిశీలించడం జరిగిందని, అత్యంత పారదర్శకంగా తనిఖీ పనులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరాచారి, డిప్యూటీ తహశీలుదారు సురేశ్, శ్రీకాంత్, సిబ్బంది ఉన్నారు.

ఆశావర్కర్లకు కనీస వేతనం నెలకు రూ. 26వేలివ్వాలి

నవతెలంగాణ-నేరేడుచర్ల

ఆశా వర్కర్లకు కనీస వేతనం నెలకు రూ. 26వేలివ్వాలని సీఐటీయూ మండల కార్యదర్శి నీలా రామ్మూర్తి డిమాండ్ చేశారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ అనుసరిస్తున్న ప్రజా కార్మిక రైతు వ్యవసాయ కూలీ వ్యతిరేక విధానాలకు నిరసనగా జాయింట్ ప్లాట్ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో ఈనెల 16న అఖిల భారత స్థాయి కార్మికుల సమ్మెతో పాటు గ్రామీణ భారత బంద్‌కు సహకరించాలని పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఆశా వర్కర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.అనంతరం వైద్యాధికారి నాగినికి ఆశాలతో కలిసి సమ్మె నోటీసు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆశావర్కర్లు తులసి, సీతమ్మమంజుల, లక్ష్మిసీత, రజిత, పావని, యశోద, లలిత, కవిత, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





మహబూబ్‌బాద్ పార్లమెంట్ ఎంపీ టికెట్ బెల్లయ్యనాయక్‌కు కేటాయించాలి

నవతెలంగాణ-చివ్వెంల

మహబూబ్‌బాద్ పార్లమెంట్(ఎంపి)టికెట్ ను లంబాడీ హక్కుల పోరాట సమితి వ్యవస్థాపకుడు, కాంగ్రెస్ ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బెల్లయ్యనాయక్‌కు కేటాయించాలని బుధవారం హైదరాబాదులోని గాంధీభవన్‌లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌చార్జి దీపాదాసుమున్షితో పాటు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులను, ముఖ్యనాయకులను లంబాడీ హక్కుల పోరాట సమితి, రాష్ట్రకమిటీతో పాటు, అన్ని గిరిజన సంఘాల ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అన్ని జిల్లాల ముఖ్య నాయకులు రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మోసపూరిత కాల్స్, మెసేజ్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

అనుమానిత వ్యక్తుల నుంచి వచ్చే మోసపూరిత కాల్స్, మెసేజ్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ పి.రవీందర్ అన్నారు.మండలపరిధిలోని దూపహాడ్ గ్రామంలో మంగళవారం రాత్రి గ్రామస్తులకు ప్రజలకు సైబర్‌నేరాల పట్ల అవగాహన కల్పించారు.అనుమానాస్పద వ్యక్తులు గ్రామాలలో తిరుగుతుంటే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రధానకార్యదర్శి ఆర్తి కేశవులు, గ్రామశాఖ అధ్యక్షులు దొంగరి సైదులు, సిబ్బంది ప్రవీణ్ పాల్గొన్నారు.

మేకలు మేపుతున్నారని తల్లి కొడుకులను చితబాదిన వైనం

నవతెలంగాణ-కోదాడరూరల్

మేకలు మేపుతున్నారని అక్క సుతో తల్లి కొడుకులను చితక బాదిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు వివరాల ప్రకారం ..మండల పరిధి లోని చిమిర్యాల గ్రామానికి చెందిన అల్లిక లక్ష్మి భర్త వెంకటప్పయ్య మేకల కాపరిగా జీవనం సాగిస్తున్నారు. బుధవారం మేకలను తోలుకొని తన కుమారుడు సంతోష్ తో కలిసి తమ పొలానికి చెందిన పొలం పక్కన సాగర్ కాలువపై ఉన్న చెట్లు చీమలు ఉన్నాయని, అక్కడ మేకలు మేపుతుండగా వాగుగెట్టు పొలం గల గొండ్రియాల గ్రామానికి చెందిన ఆసామి గార్లపాటి శంకరయ్య వారి కుమారులు పొలంలో మేపుతున్నామని అను మానంతో దూషిస్తూ ఇరువురిపై కర్రలతో దాడి చేశారని రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.



16న దేశవ్యాప్త కార్మిక సమ్మెను జయప్రదం చేయండి

నవతెలంగాణ-తుంగతుర్తి

కార్మిక,రైతు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్రప్రభుత్వ వైఖర్ని నిరసిస్తూ ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా బుధవారం తుంగతుర్తి మండల కేంద్రంలో బిల్డింగ్ వర్కర్స్‌తో సమావేశమై పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ప్రభాకర్,రమేశ్,అసంఘటిత కార్మికులు దేవా, సతీష్, సుందర్, వెంకన్న, మల్లయ్య,సోమయ్య నగేష్ పాల్గొన్నారు.

మునగాల: ఈనెల 16 దేశవ్యాప్తంగా జరిగే కార్మికుల సమ్మె,గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఎంపీడీఓ భూపాల్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు బండారు గురవమ్మ, మండల అధ్యక్షులు లంజపల్లి నాగార్జున, శ్రీను,రేణుక, రాజేష్, భిక్షం, వెంకటరత్నం, వెంకటేష్ పాల్గొన్నారు.

నూతనకల్: కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ఉద్యోగ, కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 16న జరిగే గ్రామీణ భారత్ బందును జయప్రదం చేయాలని తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కందాల శంకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండల పరిధిలోని చిల్పకుంటలో బందుకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు బొజ్జ శ్రీను, గజ్జలకృష్ణారెడ్డి కూసు సైదులు, పులుసు ప్రహ్లాద, కట్ట నర్సిరెడ్డి గజ్జల శ్రీనివాస్‌రెడ్డి,జటంగి లింగయ్య ,తొట్ల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



నూతనకల్‌లో..



తుంగతుర్తిలో..

పారిశుధ్య వారోత్సవాలను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-చిలుకూరు

మండలవ్యాప్తంగా పారిశుధ్య వారవోత్సవాలను విజయవంతం చేయాలని ఎంపీడీవో ఈదయ్య అన్నారు.బుధవారం మండలకేంద్రంలోని ఒకటో వార్డులో



మునగాలలో..



మద్దిరాలలో..

పారిశుధ్య వారోత్సవాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు.ఈ నెల 7వ తేదీ నుండి 15వ తేదీ వరకు మండలంలోని అన్ని గ్రామాలలో ప్రతిరోజు పారిశుధ్య వారోత్సవాలు నిర్వహించాలని, తద్వారా గ్రామాలన్ని పరిశుభ్రంగా తయార వుతాయన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి షరీఫుద్దీన్,వార్డుసభ్యులు మమతాభేగం, ఉపేందర్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

మునగాల : మండలపరిధిలోని రేపాల గ్రామంలో మండల ప్రత్యేక అధికారి వెంకటరెడ్డి స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌కు సంబంధించిన పారిశుధ్యపనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించా రు.అనంతరం అంగన్వాడీ సెంటర్,ఆరోగ్యవైద్యశాల, ప్రాథమికపాఠశాల, గ్రామంలోని నర్సరీలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి భూపాల్‌రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు.

అర్వపల్లి : మండలపరిధిలోని కుంచమర్తి గ్రామంలో ప్రత్యేకపారిశుధ్య పనులను ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్ ప్రారంభించారు. మురిగికాలువలను పరిశీలించారు.ఈనెల 14వ తేదీ వరకు ఈ కారక్రమం ఉంటుందని తెలిపారు.ఈ కారక్రమంలో గ్రామ ప్రత్యేకాధికారి బాలునాయక్, గ్రామ పంచాయతీ కార్యదర్శి నవీన్‌రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ ఏడుకొండలు, పారిశుధ్య కార్యక్రమం ఏఎన్ఎం నాగరాణి, మాజీ వార్డుసభ్యులు భాగ్యమ్మ, పరమేశ్, మేడి వీరస్వామి గ్రామప్రజలు లక్ష్మారెడ్డి, మన్నె బాలరాములు,మన్నె దోనకొండ,మన్నె సింహాద్రి, పానగంటి నాగరాజు పాల్గొన్నారు.

మద్దిరాల: గ్రామస్తులు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మద్దిరాల గ్రామ ప్రత్యేక అధికారి, ఎంపీ బీస్ రాజేష్ అన్నారు.మండలకేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌తో కలిసి పారిశుధ్య పనులను చేపట్టారు.ఈ కార్యక్రమంలోపాఠశాల ప్రిన్సిపాల్ తేజశ్రీ,కారోబార్ రాఘవ రాజు,పాఠశాల సిబ్బంది,గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : మండలపరిధిలోని అన్ని గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమం ప్రారంభించారు. గ్రామాల్లో జరుగుతున్న కార్యక్రమాలను ఎంపీఓ దొడ్డి నరేష్ పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ నరేష్, ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు, పారిశుధ్య కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని నీటి ఎద్దడి నివారణకు సాగర్ నీరు విడుదల

- మంత్రి ఉత్తమ్‌కు కృతజ్ఞతలు తెలిపిన నాయకులు

నవతెలంగాణ-నేరేడుచర్ల

ప్రజల దాహం తీర్చడమే లక్ష్యంగా మన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నీటి విడుదల చేయాలని ఆదేశించారని ఎంపీపీ భూక్యా గోపాల్‌నాయక్,జెడ్పీటీసీ మాలోతు బుజ్జీ మోతిలాల్‌నాయక్ తెలిపారు. బుధవారం ఎల్ 10, ఎల్ 14, ఎల్బీనగర్ వరకు కాలువ వెంబడి తిరిగి పరిశీలించారు.పాలకవీడు మండలంలోని నీటి ఎద్దడి గ్రామాలలో కోమటికుంట, జాన్‌పహాడ్, దర్గా పరిసర చివరి గ్రామాలలో తాగునీరు దొరక్క అల్లాడుతున్న విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి నీటి విడుదల చేయాలని ఆదేశించారని, నీరు చివరి గ్రామాలకు చేరేలా చర్యలు తీసుకోవాలని ఎన్నెస్పీ అధికారులకు సూచించారన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు మీసాల ఉపేందర్, కాంగ్రెస్ వర్కింగ్ మండలప్రెసిడెంట్ నర్సింహారావు, నాయకులు బుచ్చయ్య,శ్రీను,నాగరాజు, సందీప్,శ్రీను,నాగరాజు,మణికంఠ, తదితరులు పాల్గొన్నారు.



పాలకవీడు మండల అభివృద్ధి అధికారిగా దయాకర్‌యాదవ్

నవతెలంగాణ-నేరేడుచర్ల

పాలకవీడు మండల అభివృద్ధి అధికారిగా దయాకర్ యాదవ్ బుధవారం ఎంపీపీ భూక్యా గోపాల్‌నాయక్,జెడ్పీటీసీ మాలోత్ బుజ్జీ మోతిలాల్‌నాయక్ సమక్షంలో పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వేసవి కాలంలో గ్రామాలలో నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకుంటామన్నారు.మండలంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలఫోరం మండల అధ్యక్షులు మీసాల ఉపేందర్,నాయకులు నర్సింహారావు, బుచ్చయ్య,సైనవలి, సందీప్,పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



ఇసుక లారీలపై కేసు నమోదు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న రెండు లారీలను బుధవారం తెల్లవారుజామున తెలంగాణ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వారు పట్టుకొని పోలీసులు కు అప్పగించారు. లారీలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుఎస్సై నవీన్ కుమార్ తెలిపారు. వివరాల్లోకి వెళితే..మునుగోడ్ మండలానికి చెందిన నిమ్మల సుమన్ అనే వ్యక్తి అక్రమంగా ఇసుకను తన రెండు లారీలలో నింపుకొని భద్రాచలం నుంచి హైదరాబాద్ కు తరలిస్తుండగా చిట్యాల క్రాస్‌రోడ్ వద్ద ఎస్ఎండిసి వారు పట్టుకొని పోలీస్‌లకు అప్పగించారు.

మంత్రి కోమటిరెడ్డి ని కలిసిన వీరేశం, రవీందర్



నవతెలంగాణ-నకిరేకల్

తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటో గ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని బుధవారం హైదరాబాద్ బంజారాహిల్స్ లోని మినిస్టర్ క్వార్టర్స్ లో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం శాలువా కప్పి సత్కరించారు.

ఎస్సీ కార్పొరేషన్‌ను సందర్శించిన స్పెషల్ ఆఫీసర్ ఆనంద్ కుమార్

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

జిల్లా కేంద్రంలోని ఎస్సీ కార్పొరేషన్‌ను ఆకార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్ బి ఆనంద్ కుమార్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా రివ్యూ సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం రికార్డులను తనిఖీ చేశారు. కార్పొరేషన్ ద్వారా మంజూరైన పౌల్ట్రీ ఫారం, డైరీ యూనిట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్దిదారులు యూనిట్ల మంజూరు వలన వారి జీవన విధానం మారడమే గాక సంతృప్తికరంగా జీవిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడి శ్రీనివాస్, సూపరిండెంట్ డిఐ రాజు, పద్మనాభం తదితరులు పాల్గొన్నారు.



ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు విక్రయిస్తే కఠిన చర్యలు

- ఎస్పీ చందనా దీప్తి

నవతెలంగాణ-నల్గొండటౌన్

ఎటువంటి ప్రిస్క్రిప్షన్ లేకుండా అలవాటు ఫార్మింగ్ డ్రగ్స్ విక్రయిస్తున్నందున, ఇటీవల ఒక మెడికల్ షాప్ పైన కేసు పెట్టడం జరిగిందనీ, ఎటువంటి మెడికల్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మత్తు కలిగించే టాబ్లెట్స్, ఇంజెక్షన్‌లు మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ చందనా దీప్తి హెచ్చరించారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్లు యజమానుల సమావేశంలో మాట్లాడారు. ప్రతి మెడికల్ షాప్ యజమానులు సంబంధిత నార్కోటిక్ డ్రగ్స్ విక్రయించుటకు నియమనిబంధనల ప్రకారం లైసెన్స్ ఉండాలని లైసెన్స్ ప్రకారమే మందులు విక్రయించాలని తెలిపారు. షెడ్యూల్ H,H1,X ప్రకారం సంబంధిత లైసెన్స్ కలిగి ఉన్న వారు మాత్రమే సంబంధిత మందులు విక్రయించాలని అన్నారు. ఏవరైన డ్రగ్‌లైసెన్స్ లేకుండా ఔషధాలను విక్రయించిస్తే స్పెషల్‌డ్రైవ్‌లు నిర్వహిస్తు చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. 18(సి) ప్రకారం డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ యాక్ట్, 1940లోని సెక్షన్ 27(బి)(i) ప్రకారం సంబంధిత లైసెన్స్ ప్రకారం బిల్ నంబర్, డాక్టర్ పేరు, వినియోగదారుని పేరు డ్రగ్ పేరు, అన్ని రిజిస్టర్ లో నమోదు చేయాలి లేని యడల శిక్షారులు అవుతారని అన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు నిబంధన ప్రకారం నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డ్రగ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ డ్రగ్స్ కంట్రోలర్ దాసు, సిఐలు రుద్వీర్ కుమార్, శ్రీను, కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్లు అసోసియేషన్ అధ్యక్షులు వేంకటపతి, మెడికల్ షాప్ యజమానులు పాల్గొన్నారు.

రమాబాయి అంబేద్కర్ జయంతి

నవతెలంగాణ-దేవరకొండ



ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం రమాబాయి అంబేద్కర్ 127 వ జయంతి ఉత్సవాలు స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు.చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సతీమణి రమాబాయి జీవితం నేటి సమాజానికి ఆదర్శమయిందని, ఆమె తోడు పాటు ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనార్టీ వర్గాలకు కృషి సహకారం వల్ల బడుగు బలహీన వర్గాలలో వెలుగునిచ్చిందన్నారు. మహిళలు బహుజన రాజ్యం కోసం పాటుపడాలని ప్రజాసంఘాల నాయకులు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఏకుల రాజారావు,జిల్లా అధ్యక్షులు కంబాలపల్లి వెంకటయ్య, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్,బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ప్రధన కార్యదర్శి చోల్లేటి భాస్కరాచారి, రాచమల్ల నాగయ్య ముదిరాజ్, వరికుప్పల శీను(ఎక్స్ ఆర్మీ), బోయిని చంద్రమౌళి , మేడ సైదులు , ఎమ్మార్పీఎస్ నాయకులు పండ్ల గోపి, జగదీష్ , మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మార్చి 29లోపు ఓటర్ల తుది జాబితా

గతం కంటే తగ్గిన పట్టభద్రుల నమోదు.!

24న ముసాయిదా ఓటర్ల జాబితా

నవతెలంగాణ-నల్లగొండటౌన్

వరంగల్, ఖమ్మం, నల్లగొండ,పట్టభద్రుల ఎమ్మెల్సీ పరిధిలో ఓటు నమోదుకు మంగళవారంతో గడువు ముగిసింది. మూడు ఉమ్మడి జిల్లాల పరిధిలో మంగళవారం సాయం తం వరకు 4.43 లక్షల మంది పట్టభద్రులు ఆన్లైన్, ఆఫ్లైన్ ద్వారా ఓటరు నమోదుకు దరఖాస్తుచేసుకున్నారు. వచ్చిన దరఖాస్తులు ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా ఉంటే వాటిని ఓకే చేస్తారు. సవ్యంగా లేని వాటిని తిరస్కరిస్తారు. ఈ నెల 24వతే దీన ఈ ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రకటిస్తారు. ఆ జాబితాపై ఈ నెల 25వ తేదీ నుంచిమార్చి 14వరకు అభ్యంతరాలను స్వీకరించి పరిష్కరిస్తారు.ఈనెల 25వ తేదీనుంచి మార్చి 14 వరకుఓటు నమోదు కోసం దరఖాస్తులు సైతం స్వీకరించనున్నారు. ఏప్రిల్ 4వ తేదీన తుది ఓటర్ల జాబితానుప్రకటించనున్నారు. గ్రాడ్యుయేట్లు స్వయంగా ఓటరుగా నమోదు చేసుకోవడంతో పాటు ఎన్నికల్లో పోటీ చేయాలని భావిస్తున్న వారు ప్రత్యేకంగా కేంద్రాలను పెట్టి ఈ ప్రక్రియను నిర్వహిస్తున్నారు. 2023 డిసెంబర్ 30 నుంచి ఓటర్ల నమోదు ప్రక్రియ మొదలైంది. 2023 నవంబర్ 1 నాటికి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి మూడేండ్లు గడిచిన వారు ఈ ఎన్నికలో ఓటు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని కేంద్ర ఎన్నికల కమిషన్ నిర్ణయించింది. ఇప్పటివరకు 4,43 లక్షల మంది ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకున్నట్లు అధికారులు చెబుతున్నారు. పరిశీలన అనంతరం తుది ఓటర్ల జాబితా వెల్లడిం

వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గానికి 2021లో జరిగిన సాధారణ ఎన్నికలో 4,91,396 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 3,23,377 మంది పురుషులు.. 1,67,947 మంది మహిళలు. ఓటు వినియోగించుకున్నారు. గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీగా ఉన్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఇటీవలి ఎన్నికల్లో జనగామ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. ఈ స్థానానికి ఇప్పుడు ఉప ఎన్నిక నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నిక కోసం ఓటర్లు ప్రతిసారి నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. సాధారణ ఎన్నికతో పోల్చితే ఉప ఎన్నికలో ఓటర్ల సంఖ్య ప్రస్తుతానికి తక్కువగానే ఉన్నది. ప్రతిసారి నమోదు చేసుకోవడం దీనికి కారణంగా కనిపిస్తున్నది.

12 జిల్లాల పరిధిలో....

వరంగల్-ఖమ్మం-నల్లగొండ గ్రాడ్యుయే ట్స్ నియోజకవర్గ పరిధి 12 జిల్లాల్లో ఉన్నది. వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, నల్లగొండ, యాదాద్రి భువనగిరి, సూర్యాపేట, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, సిద్దిపేట జిల్లాల్లోని గ్రాడ్యుయేట్లు ఓటర్లుగా ఉంటారు. సిద్దిపేట, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, హనుమకొండ జిల్లాల్లో కొన్ని మండలాలు ఈ సెగ్మెంట్‌లోకి రావు. వరంగల్ జిల్లాల నుంచి సిద్దిపేట జిల్లాలో చేరిన కొమురవెల్లి, మద్దూరు, ధూల్మిట్ట, చేర్యా ల.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిధిలో భూపాలపల్లి, చిట్యాల, టేకుమట్ల, రేగొండ, గణపురం, మొగుళ్లపల్లి, గోరుకొత్తపల్లి మండలాలు ఈ గ్రాడ్యుయేట్ నియోజకవర్గ పరిధిలోనే ఉన్నాయి. ములుగు మండలంలో వెంకటాపూర్(నూగూరు), వాజేడు.. మహబూబాబాద్ జిల్లాలో గార్ల, బయ్యారం, మండలాలు.. హనుమకొండ జిల్లాలో ఎల్కతుర్తి, భీమదేవరపల్లి, కమలాపూర్ మండలాలు ఎన్నిక జరిగే నియోజకవర్గ పరిధిలో ఉండవు.

గులాబీ జెండానే....

వరంగల్-ఖమ్మం-నల్లగొండ గ్రాడ్యుయేట్స్ నియోజకవర్గంలో ప్రతిసారి బీఆర్ఎస్(టీఆర్ఎస్) పార్టీ అభ్యర్థి గెలిచారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో శాసనమండలి ఏర్పాటు చేసేందుకు 2007లో మొదటిసారి గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నిక జరిగింది. టీఆర్ఎస్ అభ్యర్థి కపిలవాయి దిలీప్‌కుమార్ ఈ ఎన్నికలో విజయం సాధించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం టీఆర్ఎస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు రాజీనామా చేశారు. వరంగల్-ఖమ్మం-నల్లగొండ గ్రాడ్యుయేట్స్ నియోజకవర్గానికి 2009లో జరిగిన ఉప ఎన్నికలోనూ టీఆర్ఎస్ కపిలవాయి దిలీప్‌కుమార్ రెండోసారి గెలిచారు. 2015, 2021లో ఈ నియోజకవర్గానికి జరిగిన సాధారణ ఎన్నికల్లోనూ టీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి విజయం సాధించారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

నవతెలంగాణ-చింతపల్లి

అంబేద్కర్ ఆశయం సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ అన్నారు. బుధవారం మండలంలోని తక్కలపల్లి గ్రామంలో తెలంగాణ ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు మేతరి శోభారాణి ఏసు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహాన్ని నేనావత్ బాలు నాయక్, సూర్యాపేట అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు ఆవిష్కరించి మాట్లాడారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్, సబ్బండ వర్గాల కోసం రాజ్యాంగ నిర్మించిన గొప్ప నేతనని హక్కులు ఆత్మగౌరవం రాజ్యాధికారంలో భాగస్వామ్యం అనే నానుడి కోసం శ్రమించిన ఏకైక వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. అనంతరం వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్ , సర్పంచ్ ముద్దం సత్తెమ్మ మారయ్య గౌడ్ ఎంపీటీసీ పొగాకు శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ గౌరవ అధ్యక్షులు పోతగోని రామస్వామి గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం , జిల్లా నాయకులు దొంతం సంజీవరెడ్డి , మాజీ జెడ్పిటిసి హరినాయక్, మాజీ ఎంపీపీ రవినాయక్, చింతపల్లి మాజీ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, అంగిరేకుల గోవర్ధన్, పీఏసీఎస్ చైర్మెన్ వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండ్లపల్లి నర్సింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ముద్దం రవీందర్ గౌడ్ , కురుమేడు గ్రామ



శాఖ అధ్యక్షులు బుర్రి కృష్ణయ్య గౌడ్ మాజీ సర్పంచ్ కురుమేటి బజారు, తదితరులు పాల్గొనఆనరు.

బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ అన్నారు. బుధవారం చింతపల్లి మండలంలోని తక్కల్లపల్లి గ్రామానికి పలు శంకుస్థాపనలో భాగంగా తక్కల్లపల్లి గ్రామానికి వచ్చి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలవేసి, ఆయన సేవలను కొనియాడారు.

పోరాటాల గడ్డ నల్లగొండ పై కాంగ్రెస్ జెండా ఎగరవేయాలి

- రాష్ట్రమహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు

నవతెలంగాణ-నల్లగొండటౌన్

నల్గొండ పార్లమెంటుకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీమెజార్టీతో గెలిపించి కేంద్రంలో రాహుల్ గాంధీ నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు మహిళా కాంగ్రెస్ శ్రేణులు కృషి చేయాలని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావు అన్నారు. బుధవారం నల్గొండ పార్లమెంటు మహిళా కాంగ్రెస్ సమావేశము జిల్లా కేంద్రంలోని రత్న ఫంక్షన్‌హాల్‌లో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు గోపగాని మాధవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాలలో అవకాశం కల్పిస్తున్నామని గొప్పలు చెబుతూ నిరంతరం మహిళలపై వేదింపులు జరుగుతున్న పట్టించుకోవడంలేదని బీఆర్ఎస్, బీజేపీకి బుద్ధిచెప్పాలన్నారు.ప్రభుత్వం ఆరు గ్యారెంటీలతోపాటు మహిళాభివృద్ధి కోసం పెద్ద పీట వేస్తుందన్నారు. మహిళా మేనిఫెస్టో గురించి మహిళల అభిప్రాయాలను సేకరించి రానున్న పార్లమెంట్ ఎన్నికలలో మహిళలు అత్యధిక స్థానాలలో పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ ఇన్చార్జి



కోఆర్డినేటర్ నీలం పద్మ, స్టేట్ జనరల్ సెక్రెటరీ సుకన్య, ఆదిత స్వప్న, రామేశ్వరి, అరుణ ,దుబ్బారూప, సుజాత, సూరెడ్డి సరస్వతి, నాంపల్లి భాగ్య, నల్లగొండ గీత, టి లక్ష్మి, వి పద్మ ఉదయశ్రీ శ్రీలలితతో పాటు పార్లమెంటు పరిధిలోని ఆయా జిల్లాలకు చెందిన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, జిల్లా కమిటీల సభ్యురాల్లు, మండల అధ్యక్షురాల్లు, పట్టణ అధ్యక్షురాల్లు, వార్డు అధ్యక్షురాళ్లతోపాటు తదితరులు పెద్ద ఎత్తును మహిళలు పాల్గొన్నారు.



ఉచిత ట్యూషన్ బాలమందిరం పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-ఆలేరుటౌను

ఆలేరు పట్టణంలో సంఘమిత్ర సేవాసమితి ఆధ్వర్యంలో ఉచిత ట్యూషన్ బాల మందిరం ఆలేరు మండల ఇంచార్జ్ కుళ్ళ సిద్దులు అధ్యర్యంలో బుధవారం స్థానిక గెస్ట్‌హౌస్ ఆవరణంలో వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘమిత్ర సేవా సమితి (అమ్మా, నాన్న, ఆచార్య) అనే నినాదంతో 12 సంవత్సరాలలోపు పిల్లలకు ఉచిత ట్యూషన్, విద్యాబోధన నిర్వహించబడుతుందన్నారు. సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘమిత్ర సేవాసమితి జిల్లా కోఆర్డినేటర్ కంతుల శంకర్, బోడ నరేష్, కోరుటూరి ఉపేందర్, రాంచర్ల సిద్దులు, తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-ఆలేరుటౌను

ఆలేరు మండలం శ్రీనివాసపురం గ్రామంలో ఇటీవల మరణించిన చౌడబోయిన సత్తెమ్మ కుటుంబ సభ్యులను బుధవారం మాజీ సర్పంచ్ వడ్ల నవ్య శోభన్ బాబు పరామర్శించారు. తక్షణ సహాయంగా రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో చౌడబోయిన మల్లేశం,యాదగిరి ,కనకయ్య ఆంజనేయులు, మైసయ్య ,చంద్రమౌళి, స్వామి, పరుశరాములు, సత్యనారాయణ, రాములు, శ్రీశైలం, ఎల్లయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో భాషబోయిన రాజేశ్ చేరిక

నవతెలంగాణ-భువనగిరి

బీఆర్ఎస్ పార్టీ నాయకులు భాషబోయిన రాజేష్ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో బుధవారం చేరారు. ఆయన మాట్లాడుతూ సొంతగూటికి చేరానని తెలిపారు.

ఆర్థిక సాయం

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండల పరిధిలోని అక్కంపల్లి చెందిన శంకరి మల్లయ్య, పహిల్వాన్ పురంలో శివరాత్రి పార్వతమ్మలు మంగళవారం మృతి చెందడంతో మండలంలోని పహిల్వాన్ పురం కు చెందిన ఏజెఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సౌజన్యంతో 5 వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు.

అల్లాపురంలో గావ్‌చలో.. గర్‌చలో

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

అల్లాపురం గావ్ చలో గర్ చలో కార్యక్రమంలో భాగంగా బుధవారం ప్రవాసి కట్ట కృష్ణ బూత్ అధ్యక్షులు కొలను జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. గత 10 సంవత్సరా లుగా మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత కరోనా వ్యాక్సిన్, రేషన్ బియ్యం, 370 ఆర్టికల్ రద్దు, మహిళా రిజర్వేషన్ బిల్లు, ఆయుష్మాన్ భారత్, ఎస్సీ వర్గీకరణ పథకాలను ఇంటి ఇంటికి వివరిస్తూ ప్రచారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఏనుగు అంజిరెడ్డి, ఊడుగు యాదయ్యగౌడ్, బత్తుల కృష్ణయ్యగౌడ్, అర్ధ రామచం ద్రారెడ్డి,సామ ప్రభాకర్ రెడ్డి, భూతం కిరణ్ యాదవ్ ,రాసాల మహేందర్ యాదవ్ పాల్గొన్నారు.



చిన్న మేడారం జాతరకు ముస్తాబవుతున్న లక్ష్మక్క పల్లి

నవతెలంగాణ-రాజపేట

రాజాపేట మండలం లక్ష్మక్కపల్లి గ్రామ సమీపంలో ఈనెల 21వ తేదీ నుండి మినీ మేడారం జాతర నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు చెప్పారు. బుధవారం వారు విలేకరులకు వివరాలు తెలుపుతూ నాలుగు రోజులపాటు ఈ కార్యక్రమం జరగనుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

సీఐని సన్మానించిన నాయకులు

నవతెలంగాణ-రాజపేట

పోలీస్‌స్టేషన్‌లో బుధవారం యాదగిరిగుట్ట రూరల్ సిఐ వేణుగోపాల్ ను రాజాపేట మండలం కు చెందిన పలువురు నాయకులు కలిసి శాలువాతో సత్కరించారు. ఆయనపోలీస్ స్టేషన్లో పళ్ళు రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సట్టు తిరుమలేశ, మాజీ సర్పంచి గుంటి మధుసూదన్ రెడ్డి, ఎర్రగోకుల రాజు, ఎండి యూసుఫ్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు.

జిల్లావ్యాప్తంగా పారిశుధ్య కార్యక్రమాలు

ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్


బొమ్మలరామారంలో..

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండల కేంద్రంలోని చౌరస్తా వద్ద తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రభుత్వం నుండి వచ్చే పథకాలు ప్రతి లబ్ధిదారులకు అదే విధంగా కృషి చేస్తామన్నారు, గ్రామంలో శానిటేషన్ పనులు అన్ని సరిగ్గా ఉండాలన్నారు. మండలానికి పెద్ద ఎత్తున నిధులు తీసుకుని వచ్చి అన్ని గ్రామాలను అభివృద్ధి చేసుకుందామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు,ప్రజాప్రతినిధులు, గ్రామ పంచాయతీ కార్మికులతో కలసి పాల్గొన్నారు.

యాదగిరిగుట్టరూరల్:

యాదగిరిగుట్ట మండలం మల్లాపురం బుధవారం, గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ప్రభుత్వం చేపట్టిన పారిశుద్ధ్య వారోత్సవాలలో భాగంగా స్పెషల్ ఆఫీసర్ యాదగిరిగుట్ట తహసిల్దార్ వెంకటేశ్వర్లు, పంచాయితీ కార్యదర్శి ఈక్కిరి ఉపేష్, ప్రాదేశిక సభ్యులు కర్రే విజయ వీరయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామ ప్రజలతో చేయి చేయి కలుపుదాం గ్రామ అభివృద్ధికి తోడ్పడుదాం అనే నినాదంతో గ్రామపంచాయతీ నుండి ర్యాలీగా బయలుదేరి ప్రజలకు చైతన్యపరిచే కార్యక్రమం నిర్వహించారు. వీరి పర్యవేక్షణలో సిబ్బంది రోడ్లు డ్రైనేజీలు


యాదగిరిగుట్ట రూరల్‌లో..

పలు పరిశుద్య పనులు నిర్వహించారు. గ్రామంలో ప్రజల దగ్గరికి వచ్చి పలు సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మూల్యాంక, చంద్రకళ, తేజశ్రీ కరోబార్, కర్రె చంద్రశేకర్, గ్రామ పెద్దలు మారబోయిన బాలరాజు, కర్రె పేదోళ్ల గణేష్, నిమ్మల కనకరాజు, భూషోల రాము, అంగన్వాడి టీచర్స్ మంజుల, అరుణ, వైద్య సిబ్బంది సిద్ధమ్మ, రేణుక, అండాలు, గ్రామపంచాయతీ సిబ్బంది శంకర్, ఐలయ్య, రాజు, ఎల్లయ్య రామచంద్రయ్య, లక్ష్మి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ రూరల్:

పారిశుద్యంతోనే ప్రజా ఆరోగ్యం సాధ్యం అవుతుందని స్థానిక ఎంపీడివో వెల్వర్తి గ్రామపంచాయతి ప్రత్యేక అధికారి గీతా రెడ్డి అన్నారు. బుధవారం మండల వ్యాప్తంగా నిర్వహించిన పారిశుధ్య వారోత్సవాల సందర్భముగా వెల్వర్తిలో పారిశుధ్య సిబ్బందితో కలిసి పారిశుధ్య వారోత్సవాలలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ పారిశుద్యం కోసం గ్రామాలలోని ప్రజలు అంతా సహకరించాలని గ్రామంలో చెత్తా చెదారం, మురుగు నీరు నిల్వకుండా పంచాయతీ సిబ్బంది పనిచేయాలని, ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేందర్, కల్కురి రాములు, నామాల ఉప్పలయ్య, కల్కురి ముత్యాలు, బుడిగె కిష్టయ్య, భిక్షమయ్య, వెంకటేశం, యాదగిరి, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్



వలిగొండ రూరల్‌లో..

గ్రామాలలో పేరుకుపోయిన సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం పారిశుద్ధ్య వారోత్సవాలు నిర్వహిస్తుందని ఆలేరు డిప్యూటీ తాసిల్దార్ రాఘవాపురం గ్రామ ప్రణయ్ అన్నారు. ఆలేరు మండలం రాఘవాపురంలో బుధవారం పారిశుద్ధ్య వారోత్సవాల్లో భాగంగా డిప్యూటీ తహసిల్దార్, గ్రామ సెక్రెటరీ ,పారిశుద్ధ్య సిబ్బందితో కలిసి గ్రామాన్ని పరిశీలించారు. అనంతరం గ్రామసభ సెక్రటరీ తిరుమల చారి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ సభను ఉద్దేశించి డిప్యూటీ తాసిల్దార్ మాట్లాడారు. సమస్యల పరిష్కారానికి సోపుపిట్స్, మల్లన్న గుడి నుండి దారి ఏర్పాటు, బోర్ మోటార్ ప్రెస్సింగ్ దాంతోపాటు, కొత్త జాలి కేసింగ్ వేయడం, హెల్తుసెంటర్ ,ఎస్సీ కాలనీల వద్ద డ్రైనేజ్ నిర్మాణం, ప్రాథమిక పాఠశాల వద్ద, ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద అవసరమైన చోట్ల మొరం, మట్టి పోయడం, రాఘవపురం నుండి మల్లన్న టెంపుల్ వెళ్లే దారిలో, కొత్త బావి వద్ద జడ్పీ నిధులనుండి 2 లక్షలు వచ్చినప్పటికీ పనులు జరగలేదని, కందుల నాగయ్య ఇంటి వద్ద, కందుల నరసయ్య ఇంటి వద్ద డ్రైనేజీ రిపేర్, మంచినీటి పైపుల మరమ్మత్తులు, అంగన్వాడి స్కూల్ వద్ద టాయిలెట్స్ నిర్మాణం, ఉపయోగం లోకి తేవడం వంటివి, విద్యుత్ పోల్స్ ఏర్పాటు జంగల్ కటింగ్ తొలగింపు, మీది చెరువులో ఫిష్ వర్నింగ్, డిప్యుటీ తాసిల్దార్, గ్రామ స్పెషల్ అధికారి దృష్టికి ప్రజలు తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ తిరుమల చారి, కరోబర్ ఉప్పలయ్య, వివో ఏ లావణ్య, ఫీల్డ్ అసిస్టెంట్ రాజు, గ్రామస్తులు తుంగ కుమార్, నమిలే రాజశేఖర్, కే


ఆలేరుటౌన్‌లో..

సోమయ్య, ఎం సోమయ్య, ఎస్ విశ్వనాథం, ఎస్ రాములు తదితరులు పాల్గొన్నారు.

కొలనుపాక గ్రామంలో..

మండలంలోని కొలనుపాక గ్రామంలో గ్రామాధికారి ప్రత్యేక అధికారి ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్ రావు హాజరై గ్రామసభను ఉద్దేశించి మాట్లాడారు. మండలంలోని ఇతర గ్రామాలలో గ్రామ సెక్రటరీల అధ్యక్షతను సమావేశాలు నిర్వహించారు. తాగునీరు, పారిశుద్ధ్యం, ఇతర సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన అంశాల గురించి చర్చించారు కొల్లూరు గ్రామంలో నెల 15వ తేదీన గ్రామసభ నిర్వహించనున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, గ్రామ సెక్రటరీలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.


అడ్డగూడురులో..

అడ్డ గూడూరు:

మండల పరిధిలోనీ చౌల్లరామరంలో ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాలు బుదవారం మండల ప్రత్యేక అధికారి కృష్ణమూర్తి, ఎంపీపీ అంజయ్యతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పలు కాలనీలలో ఈ నెల 14 వరకు చెత్తాచెదారాలను ఏరివేయడం, చెట్ల పొదలను తొలగించడం వంటి కార్యక్రమాలను చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి ఇరిగేషన్ ఏఈ చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్లు కొమ్మడి శకుంతల ప్రభాకర్ రెడ్డి, నిమ్మనగొటి జోజి, గ్రామపంచాయతీ సిబ్బంది, అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, మహిళా సమైక్య సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


చౌటుప్పల్ రూరల్‌లో..

చౌటుప్పల్ రూరల్:

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పారిశుద్ధ్య వారోత్సవాల సందర్భంగా పంతంగి గ్రామంలో స్పెషల్ ఆఫీసర్ స్థానిక తహసిల్దార్ శివకోటి హరికృష్ణ బుధవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ఎంపీటీసీ సభ్యురాలు బోయ ఇందిర సంజీవ మాట్లాడుతూ పంతంగి గ్రామాన్ని పారిశుద్ధ్య గ్రామంగా తీర్చిదిద్దాలని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి దూడల బిక్షంగౌడ్ నాయకులు బోయ రామచందర్ సహస్ర ఫౌండే ఫౌండేషన్ చైర్మన్ చినుకాని శివ ప్రసాద్ మాజీ ఉపసర్పంచ్ బోయ లింగస్వామి బోయ అంబేద్కర్ మాజీ సర్పంచ్ చిర్క సంజీవరెడ్డి జాజుల అంజయ్య కడగంజి జనార్ధన్ కార్యదర్శి చింతల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

అంగన్‌వాడీ కేంద్రంలో ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం

నవతెలంగాణ-పెద్దవూర

అంగన్‌వాడీలే కేంద్రంగా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యం అవుతుందని అనుముల ఐసీడీఎస్ ప్రాజెక్టు సూపర్ వైజర్ గౌసియా బేగం అన్నారు. మంగళవారం మండలం లోని చలకుర్తి సెక్టార్ పరిధిలోని తుంగతుర్తి అంగన్‌వాడీ కేంద్రంలో భేటీ బచావో, భేటీ పడావో,పోషణ పట్వాడ, పోషణమాసం, అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సూపర్ వైజర్ మాట్లాడుతూ గర్భిణీలు తీసుకోవాల్సిన పోషక నియమాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్, రమణ, ఏఎన్ఎం లు సైదమ్మ, సత్యమ్మ, గర్భిణులు బాలింతలు, చిన్నారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అంగన్వాడీలో అక్షరాభ్యాస కార్యక్రమం



నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలం లెంకలపల్లి గ్రామంలోని లెంకలపల్లి -1 అంగన్వాడీ కేంద్రంలో బుధవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మూడు సంవత్సరాల చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మ హాజరై చిన్నపిల్లల తల్లులకు,గర్భిణీ స్త్రీలకు పోషకాహారం పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉమాదేవి,విలేజ్ డాక్టర్ గోపీనాథ్, ఏఎన్ఎం జ్యోతి,అంగన్వాడీ టీచర్ అయితగోని అండాలు, ఆశాలు పద్మ,సైదాబీ,తల్లులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపన శోభాయాత్రను ప్రారంభించిన కంచర్ల

నవతెలంగాణ-నల్లగొండటౌన్

పాతబస్తీ హనుమాన్ నగర్ అభయాంజనేయస్వామి దేవాలయం ప్రతిష్ఠాపన శోభాయాత్రను బుధవారం అభయాంజనేయ స్వామి విగ్రహం శోభాయాత్ర మర్రిగూడ ఎల్లమ్మ దేవాలయం నుండి మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ బొర్ర సుధాకర్, మాజీ ఆర్వో మాలే శరణ్య రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి,కౌన్సిలర్‌లు, అభిమన్యు శ్రీనివాస్,మారగోని గణేష్,వట్టిపల్లి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, కార్యదర్శి సంధినేని జనార్దన్ రావు, మాజీ కౌన్సిలర్ లు రావుల శ్రీనివాస రెడ్డి,మెరుగు గోపి,దొడ్డి రమేష్,తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం చేసిన గుత్తా అమిత్ రెడ్డి

నవతెలంగాన -చిట్యాల టౌన్

మండలం లోని ఉరుమ డ్డగ్రామానికి చెందిన మర్రి శ్రీధర్ (24) హైదరా బాదులోని కొయ్యడ దగ్గర యాక్సిడెంట్ లో బుధవారం చనిపోవడం జరిగింది, విషయం తెలుసు కున్న గుత్తా వెంకట్ రెడ్డి మెమో రియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి , శ్రీధర్ మృతదేహానికి పూలమాలవేసి కుటుంబ సభ్యులను ఓదార్చారు మృతుని కుటుంబ సభ్యులకు 15,000 రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పల్లపు బుద్ధుడు, ట్రస్టు సభ్యులు ఉయ్యాల నరేష్, జన్నపాల శ్రీను, మాజీ వార్డ్ మెంబర్ దుబ్బ గోపాల్ మర్రి యాదగిరి, రమేష్, సురేష్, సోమనబోయిన మహేష్ , రూపని నరసింహ, శివ తదితరులు పాల్గొన్నారు

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాన-చిట్యాలటౌన్

పట్టణానికి చెందిన నూనె శ్రీనివాస్ అనారోగ్యానికి గురై కామినేని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. చిట్యాల జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల కు చెందిన 1988-89 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు బుధవారం శ్రీనివాస్ ఇంటికి వెళ్లి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిరిగిరి దశరథ రెడ్డి, గంజి వెంకటేశం, చిరుమర్తి యాదయ్య,ఎళ్ల వెంకన్న, కూరెళ్ల యాదయ్య, పల్లె వెంకన్న ఏల మల్లేష్, దాడి అరుణ, గడ్డం వరలక్ష్మి కోడి జానకి తదితరులు పాల్గొన్నారు.

రోగులకు అల్పాహార వితరణ

నవతెలంగాణ-నల్గొండటౌన్

రిటైర్డ్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ డేనియల్ పదవ వర్ధంతి సందర్భంగా ఆయన సతీమణి లయన్ పుష్ప డేనియల్ బుధవారం జిల్లా కేంద్రంలోని మదర్ థెరిసా హోంలో క్వింటా బియ్యం, లెప్రసీ హెల్త్ సెంటర్లో క్వింటా బియ్యం, గవర్నమెంట్ హాస్పటల్లో 500 మంది రోగులకు అల్పాహార వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎంఎ నీలగిరి అధ్యక్షులు డాక్టర్ జి. అనిత రాణి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ డాక్టర్ పుల్లారావు, లక్ష్మియాస సరళ జిల్లా ఇందిర, లయన్ హేమలత, బచ్చు దయాకర్,రాము మహేష్ పాల్గొన్నారు.

దైవ చింతనతో మానసిక ప్రశాంతత:ఎమ్మెల్యే బాలు నాయక్

నవతెలంగాణ-పెద్ద అడిశర్లపల్లి

దైవ చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని,ప్రతి ఒక్కరు భక్తి భావంతో మెలగాలని దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు.గురువారం ఆయన పార్టీ కార్యాలయంలో మండలంలోని బాలాజీ నగర్ తండాలో గల బాలాజీ శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని జాతర పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ మెగావత్ బస్సీలాల్, మాజీ ఎంపీపీ తేర సత్యనారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ రామచంద్రనాయక్, మాజీ ఎంపీటీసీ సంఘు నాయక్, దేవాలయ కమిటీ వైస్ చైర్మన్ రమేష్ నాయక్, కమిటీ సభ్యులు సక్రు నాయక్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

10,11న తెలంగాణ రాష్ట్ర గర్ల్స్ కన్వెన్షన్‌ను జయప్రదం చేయండి

నవతెలంగాణ-దేవరకొండ

ఈనెల 10 11వ తేదీన నల్లగొండజిల్లాకేంద్రంలో జరిగే తెలంగాణ రాష్ట్ర గర్ల్స్ కన్వెన్షన్ ను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బూడిగ వెంకటేష్ పిలుపునిచ్చారు. బుధవారం ఆ సంఘం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో చందంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నల్గొండలో జరగబోయే తెలంగాణ రాష్ట్ర గర్ల్స్ కన్వెన్షన్ కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం మహిళలకు, విద్యార్థులకు రక్షణ కల్పించడంలో విఫలమైందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల యూనివర్సిటీల సబ్ కమిటీలు సుమారు 300 మంది హాజరు కానున్నట్లు తెలిపారు.అఖిలభారత గర్ల్స్ కన్వీనర్ దీప్తితాదార్శ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రామావత్ లక్ష్మణ్, పావని,అఖిల,శివాని, స్వాతి,మంజుల,శైలజ నవ్య,ఉషారాణి,హావెజు, అఖిల్,సాయికిరణ్, గణేష్, కిరణ్ కుమార్, మహేందర్,అనిల్,రాకేష్, జశ్వంత్,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : ఈ నెల 10 ,11 తేదీలలో నల్లగొండలో జరగబోయే తెలంగాణ రాష్ట్ర గర్ల్స్ కన్వెన్షన్ కరపత్రాలనుదామరచర్ల మండలంలోని ఆదర్శ పాఠశాలలో బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి వీరన్న నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బలమైన చట్టాలు చేయడంలో ఘోరంగా విఫలమయ్యాయన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు అజయ్, శివ, రాహుల్, పవన్, ప్రసాద్, చరణ్, అనుష, శృతి, గాయత్రి, సోనీ, సుస్మిత, కల్పన, బిందు, శ్రీదివ్య, కారుణ్య, శ్రీ హన్సిక, తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాల ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-పెద్దవూర

మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను బుధవారం డీటీడీవో రాజ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులకు అమలవుతున్న వంద రోజులు ప్రత్యేక ప్రణాళికను పరిశీలించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించారు.విద్యార్థులతో మెనూ విషయాలు అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు మలేరియా,డెంగ్యూ, టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధులకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులకు ఆదేశాలు ఇచ్చారు.మెనూ ప్రకారం ఆహారాన్ని వేడిగా విద్యార్థులకు వడ్డించాలని, వార్డెన్ ను ఆదేశించారు.తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి వారి నైపుణ్యాలను పరీక్షించడం జరిగింది. అదేవిధంగా పాఠశాల రికార్డులను పరిశీలించి తగు సూచనలు చేయడం జరిగింది.పదవ తరగతి లో ప్రతి విద్యార్థి కి ఎక్కువ జిపిఏ సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బాలాజీ నాయక్, వార్డెన్ బాలకృష్ణ, ఉపాధ్యాయులు రాంరెడ్డి, కృష్ణ, షబ్బీర్, సంధ్య, సురేందర్, సైదులు, శాంతి పాల్గొన్నారు.

మరో రెండు రోజుల్లో రెండు పథకాలు అమలు

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-బొమ్మలరామారం

మరో రెండు మూడు రోజుల్లోనే మరో రెండు పథకాలు అమలు చేస్తామని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మండలంలోని సోలిపేట గ్రామపంచాయతీ పరిధిలోని రాముని తండాలో బుధవారం బీర్ల ఫౌండేషన్ సౌజన్యంతో నిర్మించిన వాటర్ ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతు పేద ప్రజల కోసం ఆలోచించే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీరాములు నాయక్, ఆలేరు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నందరాజు గౌడ్, ఎంపీటీసీ శ్రీహరి నాయక్, మాజీ జెడ్పిటిసి రాజేశ్వర్ యాదవ్, సింగిల్ విండో మాజీ చైర్మన్ మోకు మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి రామ స్వామి, మహిళా అధ్య క్షురాలు సునీత,మాజీ సర్పంచ్ రెడ్డి నాయక్, నాయకులు రాంపల్లి మహేష్ గౌడ్, ముద్దం శ్రీకాంత్ రెడ్డి, బీర సత్య నారాయణ, దయాకర్ రెడ్డి, రామిడి శ్రవణ్ ప్రసాద్ రెడ్డి, బొబ్బిలి నర్సిరెడ్డి,రాజేష్ పైలెట్, తునికి మహేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

నవతెలంగాణ-మర్రిగూడ



మండలంలోని మేటిచందాపురం ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ప్రధానోపాధ్యాయులు స్వప్న పర్యవేక్షణలో విద్యార్థులు ఉపాధ్యాయ వేషధారణలో మెరిశారు. విద్యార్థుల వేషధారణను చూసి ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు మురిసిపోయారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నామాపురం ఎంపీటీసీ ఊరిపక్క సరిత నగేశ్ పాల్గొని విద్యార్థుల ప్రతిభను చూసి మెచ్చుకొని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జంగిలి లక్ష్మీప్రసన్న రవి,గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చిట్యాలటౌన్ : మండలంలోని వట్టిమర్తి గ్రామ జెడ్పీహెచ్ఎస్‌లో బుధవారం స్వపరిపాలనా దినోత్సవం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులుగా వెన్నపూసల భవ్య, కలెక్టర్‌గా రాచకొండ శరణ్య, జిల్లా విద్యాశాఖ అధికారిగా కొంపెల్లి భార్గవి, డిప్యూటీ డిఈఓ గా మునుగోటి శృతి వ్యవహరించారు. అద్భుతంగా ఆయా పాత్ర లను నిర్వహించిన విద్యార్థులకు పిఎసిఎస్ డైరెక్టర్ నర్రా మోహన్ రెడ్డి బహుమతులు ప్రదానం చేశారు . ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఇటీవల కాలంలో పదవి కాలం పూర్తిచేసిన గ్రామ సర్పంచ్ బుర్ర రవీందర్ రెడ్డి, ఉపసర్పంచ్ సాగ్గల నరేష్ , గ్రామపంచాయతీ సభ్యులను, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ జాల యాదగిరి ని శాలువాతో ప్రధానోపాధ్యాయులు పందిరి రమేష్, ఉపాధ్యాయులు యాదయ్య పి.ఆనంద్, పి. రామకృష్ణ, సూర్య ప్రకాష్ , నీరజ, రాజు, మధు ఘనంగా సన్మానించారు. గ్రామపంచాయతీ సభ్యులు పాఠశాలకు ఈ సందర్భంగా బీరువాను బహూకరించారు. ఈ కార్యక్రమంలో దామనూరి పృథ్వి, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

మత్స్య సంపదను దోచుకుంటున్న అక్రమార్కులు కారే రమణ

నవతెలంగాణ-మిర్యాలగూడ

నాగార్జునసాగర్ రిజర్వాయర్లో రింగు అలివి వలలతో మత్స్య సంపదను కొందరు అక్రమార్కులు ఆంధ్ర వైపు నుండి తెలంగాణ వైపు రిజర్వాయర్లో చొరబడి మత్స్య సంపదను దోచుకుంటున్నారని మత్స్యకారుల సంఘం అధ్యక్షులు కారే రమణ అన్నారు.బుధవారం రిజర్వాయర్లో కొందరు అక్రమార్కులు రింగు అలిగి వలలతో మత్స్యకారుల జీవనోపాధికి గండి కొడుతున్నారంటూ మత్స్యకారుల సంపదను కాపాడాలంటూ సంఘ సభ్యులతో కలిసి నాగార్జునసాగర్ విజయపురి టౌన్ పోలీస్ స్టేషన్ లో బుధవారం ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ ప్రభుత్వం నుండి జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం సుమారు 50 లక్షల చాప పిల్లలను రిజర్వాయర్లో విడుదల చేస్తుంటారని కొంతమంది అక్రమార్కులు రింగు అలివి వలలతో మా మత్స్యకారుల జీవనోపాధికి గండి కొడుతున్నారన్నారని అలాంటి వారిపై తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇలాంటి అక్రమార్కుల పట్ల మా మత్స్యకారుల జీవనోపాధిని కాపాడాలని విజయపురి టౌన్ ఎస్సై సంపత్ గౌడ్ కి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి కందాల తాతారావు, పుష్పాటి అప్పలరాజు, విజయ్, యేసు, శ్రీను పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలు అమలు

నవతెలంగాణ-చింతపల్లి

కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం 6 గ్యారంటీలను తప్పక అమలుపరుస్తుందని మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు గౌస్ పాషా అన్నారు. బుధవారం మండలంలోని కురుమేడు గేటు మీద విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 60 ఏండ్ల కాంగ్రెస్ పరిపాలనలో లేనిఅప్పులు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన వాటి నుండి అప్పుల తెలంగాణ గా మారిందన్నారు. దేవరకొండ వెనుకబడ్డ ప్రాంతమని,ప్రాంతాన్ని అభివృద్ధి చేసే ఘనత బాలు నాయక్ కే చెందుతుందదన్నారు. బాలు నాయక్ కు మంత్రి పదవి ఇచ్చి ఈ దేవరకొండ వెనుకబడ్డ ప్రాంతాన్ని అభివృద్ధి చెందేలా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ యువజన సంఘం మండల అధ్యక్షులు పోలేమోని శేఖర్, గౌడ సంఘం నాయకులు మాజీ వార్డ్ సభ్యులు బుర్రి యాదయ్య గౌడ్ ముద్దం శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చిల్లేపల్లి పీఏసీఎస్ ఇన్‌చార్జి చైర్మెన్‌గా గంట రంగారెడ్డి

నవతెలంగాణ-నేరేడుచర్ల



చిల్లేపల్లి ప్రాథమిక సహకారసంఘం ఇన్‌చార్జి చైర్మెన్‌గా గంట రంగారెడ్డి బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు.సహకార సంఘం చైర్మెన్ అనంత్ శ్రీనివాస్‌గౌడ్ తన పదవికి రాజీనామా సమర్పించడంతో జిల్లా సహకార సంఘం అధికారి ఎన్.శ్రీధర్ ఆ సహకార సంఘం వైస్‌చైర్మెన్ గంట రంగారెడ్డికి ఇన్‌చార్జి చైర్మెన్‌గా బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.సహకారసంఘం సీఈవో నాగరాజు, రంగారెడ్డి ఉత్తర్వులపత్రం అందజేయగా స్వీకరించి బాధ్యతలు చేపట్టారు.ఇన్‌చార్జి చైర్మెన్‌గా బాధ్యతలు స్వీకరించిన రంగారెడ్డిని అభినందిస్తూ కాంగ్రెస్ మండలఅధ్యక్షుడు కొణతం చినవెంకటరెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఆ సంఘం డైరెక్టర్లు వల్లపురెడ్డి, రమణారెడ్డి, వెంకయ్య, గంగరాజు, సైదులు, శ్రీను ఇన్‌చార్జి చైర్మెన్ రంగారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నూకల సందీప్‌రెడ్డి, కౌన్సిలర్ బచ్చలకూరి ప్రకాష్ , మాజీ సింగిల్ విండో చైర్మెన్లు చలసాని శ్రీనివాసరావు, కొడాలి భాస్కరరావు, నాయకులు కట్టా రామారావు, చింతమల్ల సైదులు, పారేపల్లి సత్యనారాయణ, రమావత్ పాండునాయక్, వల్లపురెడ్డి పాల్గొన్నారు.